జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

✆ సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | సోమవారం 20 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :187 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం సూర్యోదయం: 5:36 । సూర్యాస్తమయం: 6:31 చంద్రోదయం: 11:01 । చంద్రాస్తమయం: 11:06 తిథి: శుద్ధ షష్ఠి ఉ. 7:05 వరకు, తదుపరి సప్తమి నక్షత్రం: హస్త రా. 11:06 వరకు, తదుపరి చిత్త యోగం: శివం రా. 11:11 వరకు, తదుపరి సిద్ధం కరణం: తైతిల ఉ. 7:05 వరకు, తదుపరి గరజ రా. 7:04 వరకు, తదుపరి వణిజ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం

- 8 బిల్లులతో కేంద్రం రెడీ
- నీట్, అయోధ్య అంశాలపై పోరుకు విపక్షాలు సై
- సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలు
- సభలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరిన కేంద్రం
- సభలో ప్రవేశపెట్టనున్న ఎనిమిది బిల్లులు



## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

- ఎన్‌సీపీకి ఆహ్వానంపై అభ్యంతరం
- స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్
- వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే
- రెబల్ ఎంపీల పార్టీపై వివాదం
- ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీ



# అమరావతి ఓఆర్ఆర్‌లో మరో కోత



ఆరు వరుసలతో సొరంగాలు చాలు

8 వరుసలొద్దు, 6 వరుసలతో సొరంగాలు చాలంటున్న ఎన్‌హెచ్ఏఐ ప్రతిపాదనలు

మార్చాలని ఎన్‌హెచ్ఏఐ ఆదేశాలు

నిర్మాణ వ్యయం తగ్గింపే కానీ భవిష్యత్ అవసరాలు పట్టని వైనం

**అమరావతి**

అమరావతి ప్రాంతానికి కీలకం కానున్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) డీపీఆర్?లో మరో కోత విధించారు. ఎనిమిది లైన్ల రహదారి నిర్మాణానికి వీలుగా సొరంగాలు నిర్మించేలా ప్రతిపాదనలు పంపిచగా ఆరు వరుసల రహదారికే వాటిని పరిమితం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఐ) నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ఎన్‌హెచ్ఐ అధికారులు ప్రతిపాదనల్లో మార్పులు చేస్తున్నారు. దీనివల్ల భవిష్యత్‌లో ఓఆర్ఆర్ విస్తరించాలంటే సొరంగాలను విస్తరించడం సాధ్యం కాదని తెలిసినా దీనిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. అమరావతి ఓఆర్ఆర్‌ను 189.4 కిలోమీటర్ల మేర 6 వరుసలుగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం గంగినేని వద్ద అటవీ ప్రాంతంలో 2.78 కిలోమీటర్లు 1.69 కిలోమీటర్లలతో, గుంటూరు జిల్లా పేరేచెర్ల అటవీ ప్రాంతంలో 0.51 కిలోమీటర్లతో కలిపి మొత్తం 4.98 కిలోమీటర్ల మేర మూడు సొరంగాలు నిర్మించనున్నారు. ఒక్కో చోట వెళ్లే వాహనాలకు ఒకటి, - మిగతా3లో



పోలవరం ప్రాజెక్టు పూర్తికి

# 43 అంశాలతో చెక్ లిస్ట్


పోలవరంలో ప్రధాన డ్యాం నిర్మాణం అత్యంత కీలకం

ఈ నెలాఖరుకు 23 మీటర్ల ఎత్తుకు పూర్తి

53 మీటర్ల వరకు 8 నెలల్లో పూర్తిచేయాలి

వీటిలో గ్యాప్ 1, గ్యాప్ 2 డ్యాంల నిర్మాణం పూర్తిచేయడమే అన్నింటికన్నా ముఖ్యమైన లక్ష్యం

# ఆంధ్రప్రదేశ్‌లో మరో బంగారు గని



'రామగిరి' గోల్డ్ మైన్‌పై ప్రభుత్వం ఫోకస్

రామగిరి బంగారు గనుల పునరుద్ధరణపై ప్రభుత్వం ఫోకస్

ఇటీవల జీఎస్ఐతో సర్వే చేయించిన యంత్రాంగం

రామగిరిలో టన్ను మట్టికి 3.6 గ్రాముల బంగారం చేయొచ్చని నివేదిక

**అమరావతి**

కరవు సీమ స్వర్ణ సీమగా మారుతోంది. నిన్న మొన్నటి వరకు జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ పేరు మార్మోగగా ఇప్పుడు రామగిరి బంగారు గనులు రారమంటున్నాయి! ఈ ఆర్‌జీఎఫ్ కొత్తగా పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని చరిత్ర వందేళ్ల నాటిది! నిత్యం కార్మికులతో కళకళలాడుతూ పెద్ద ఎత్తున పసిడి ఉత్పత్తితో ఆ ప్రాంతమంతా ధగధగలాడేది. అంతటి ప్రాముఖ్యత ఉన్న బంగారు గనులు మూతపడటంతో స్వర్ణయుగం ముగిసిందని ప్రజలు భావించారు. కానీ ఇప్పుడే అసలు సిసలైన సువర్ణాధ్యాయం మొదలైందంటూ ప్రభుత్వం చెబుతోంది. - మిగతా3లో



# చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి

- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మాసిడోనియాకు!
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్డోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర

# అభివృద్ధి చేస్తున్నారా? స్కామ్ చేస్తున్నారా?

- ఇది రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటమే
- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి
- సాధారణంగా పోర్టుల ఆధారిత అభివృద్ధి, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అపార అవకాశాలు ఇస్తుంది
- బీపీసీఎల్ ప్లాంట్ పోర్టుకు సమీపంలోనే 9-12 ఎంఎంటీపీఏ శుద్ధి సామర్థ్యంతో, రూ.లక్ష కోట్లకు పైగా అంచనా పెట్టుబడితో ఏర్పడుతోంది
- ముడి చమురును దిగుమతి చేసుకునే పనిలో పోర్టు లోతైన జల సామర్థ్యాన్ని ఇది వినియోగించుకోనుంది.



**తాడేపల్లి**

రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ చేయటం ద్వారా పోర్టును అభివృద్ధి చేస్తున్నారా? స్కాం చేస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. ఇది రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టటమేనంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు ట్వీట్ చేశారు వైఎస్ జగన్. సాధారణంగా పోర్టుల ఆధారిత అభివృద్ధి, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అపార అవకాశాలు ఇస్తుందని చెప్పారు. ఈ అవగాహనతోనే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట వద్ద 3 పోర్టుల అభివృద్ధిలో ప్రశంసనీయ పురోగతి సాధించిందని తెలిపారు. ఈ 3 పోర్టులకు భూసేకరణ, చట్టపరమైన అనుమతులు, - మిగతా3లో

# పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం



పార్లమెంటు వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి జరగనున్నాయి. ఆగస్టు 13 వరకు కొనసాగనున్న ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం 8 బిల్లులను సిద్ధం చేసింది. ముఖ్యంగా సోమవారమే పార్లమెంట్ ముందుకు రెండు కీలక బిల్లులు రానున్నాయి. సుప్రీంకోర్టు న్యాయ మూర్తుల సంఖ్య 33 నుంచి 37 కు పెంచుతూ రూపొందించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. వందేమాతరం గేయానికి జాతీయగీతం హోదా కల్పిస్తూ రూపొందించిన బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే సమావేశాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కేంద్రం కోరింది. మరోవైపు అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీకేజీ సహా పలు కీలక అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని విపక్షాలు ప్రకటించాయి. ఈ మేరకు కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో తమ వైఖరిని స్పష్టం చేశాయి. దీంతో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడీగా సాగనున్నాయి.

**రాజ్?నాథ్ అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం**

అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో రక్షణ మంత్రి రాజ్ నాథ్ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా సహా 40 రాజకీయ పార్టీలకు చెందిన 58 మంది నాయకులు హాజరయ్యారు. ఈ భేటీలో అయోధ్య రామమందిరం విరాళాల దుర్వినియోగం, నీట్ పేపర్ లీక్, పెట్రోల్‌లో ఈ20 ఇంధన మిశ్రమం వంటి అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. మణిపుర్‌లో పరిస్థితులపైనా చర్చించాలని కోరినట్లు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. సోనమ్ వాంగ్‌చుక్ చేస్తోన్న నిరసనపై కూడా చర్చ జరగాలని సమాజ్‌వాదీ పార్టీ డిమాండ్ చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాల బలంతోనే అమలు చేయాలని డీఎంకే కోరింది. అటు పార్లమెంట్ ఎంత బాగా పనిచేస్తే దేశానికి అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని అఖిలపక్ష భేటీలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఉభయ సభల్లో విపక్షాల అభిప్రాయాలను వింటామని స్పష్టం చేశారు. విపక్షాలు కూడా తమ వాదనలను వింటారని ఆశిస్తున్నామని కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు. సానుకూల చర్చల తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లులకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఎనిమిది బిల్లుల జాబితా మాత్రమే ఉందని తెలిపారు. అదనంగా మరే బిల్లును ప్రవేశపెట్టాల్సి వచ్చినా ముందుగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో చర్చించి, ప్రతిపక్షాలకు సమాచారం ఇచ్చిన తర్వాతే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. జీరో అవర్, ప్రత్యేక ప్రస్తావనలు వంటి అంశాలు సాధారణ పార్లమెంటరీ ప్రక్రియలో భాగమేనని, ప్రతి సభ్యుడికి వాటిపై మాట్లాడే హక్కు ఉంటుందని చెప్పారు.

**వాడీవేడీగా అఖిలపక్ష సమావేశం**

అయితే ఈ అఖిలపక్ష భేటీ వాడీవేడిగా సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే కాంగ్రెస్, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, జేఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, శివసేన (యూబీటీ), ఆమ్‌ఆద్మీ, వామపక్ష పార్టీలు వాకౌట్ చేశాయి. 20 మంది తిరుగుబాటు ఎంపీలకు ఆహ్వానం పంపడంపై టీఎంసీ నిరసన తెలిపింది. తిరుగుబాటు ఎంపీల విలీనానికి స్పీకర్ ఆమోదం తెలపలేదని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పేర్కొన్నారు. టేబుల్ ఆఫీస్ జాబితాలో టీఎంసీ బలం 28గా ఉందన్నారు. 91వ సవరణ తర్వాత ప్రత్యేక కూటమికి ఆస్కారం లేదని వివరించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకే వాకౌట్ చేశామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ తెలిపారు. తుది నిర్ణయం తీసుకోకుండా టీఎంసీ సంఖ్యాబలం అంచనా వేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కాసేపటికి విపక్ష ఎంపీలు మళ్లీ సమావేశానికి తిరిగొచ్చారు.

## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపులేని పార్టీని అఖిలపక్ష సమావేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్ అధికారిక గుర్తింపు లేని పార్టీకి సమావేశంలో చోటు కల్పించడం సరికాదన్నారు. పార్లమెంట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఇప్పటికీ ఆ పార్టీ ఎంపీలు తృణమూల్ సభ్యులుగానే నమోదై ఉన్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో వారికి ప్రత్యేక పార్టీ హోదాతో ఆహ్వానం పంపడం అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. తృణమూల్‌కు చెందిన సుమారు 20 మంది రెబల్ ఎంపీలు ఇటీవల నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరారు. అయితే ఆ పార్టీకి ఇంకా అధికారిక గుర్తింపు లభించలేదు. ఈ అంశమే ఇప్పుడు అఖిలపక్ష సమావేశం చుట్టూ రాజకీయ చర్చకు దారి తీసింది. మరోవైపు ఎన్‌సీపీఐ పార్లమెంటరీ పక్ష నేత కాకోలి ఘోష్ దస్తిదార్ స్పందించారు. తమ పార్టీకి అఖిలపక్ష సమావేశంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్‌లో తమ అభిప్రాయాలు వినిపించే అవకాశంగా దీన్ని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారం రోజుల విదేశీ పర్యటనకు ఆదివారం బయల్దేరారు. తూర్పు ఐరోపాలోని మాల్డోవా, నార్త్ మాసిడోనియా, రొమేనియా దేశాల్లో ఆమె పర్యటించనున్నారు. భారత రాష్ట్రపతి మాల్డోవా, నార్త్ మాసిడోనియాలకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యాన్ని ఇచ్చింది. అలాగే, మూడు దశాబ్దాల తర్వాత భారత రాష్ట్రపతి రొమేనియాలో పర్యటించనున్నారు. జులై 19 నుంచి 25 వరకు సాగే ఈ పర్యటనలో భాగంగా మూడు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా చర్చలు జరుపుతారు. పర్యటన తొలి అంకంలో మాల్డోవా అధ్యక్షురాలు మైయా సాండు ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తారు. అనంతరం నార్త్ మాసిడోనియాకు వెళతారు. ఈ రెండు దేశాల్లోని అధ్యక్షులు, పార్లమెంట్ స్పీకర్లతో రాష్ట్రపతి ముర్ము సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ఫోరమ్‌లలో ప్రసంగించడంతో పాటు ప్రవాస భారతీయులతోనూ భేటీ అవుతారు. పర్యటన చివరి అంకంలో భాగంగా జులై 23 నుంచి 25 వరకు రొమేనియాలో పర్యటిస్తారు. ఈ పర్యటనతో ఆయా దేశాలతో భారత సంబంధాలకు కొత్త ఊపు వస్తుందని విదేశాంగ శాఖ ఆశాభావం వ్యక్తం చేసింది. పెట్టుబడి అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రపతి వెంట ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటోంది.

# బూతులు, తిట్లు, అసభ్య పదజాలం వాడడం 'అశ్లీలత' కాదు



బూతు మాటలు, దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించినంత మాత్రాన, అవి ఎంత అభ్యంతరకరంగా లేదా సభ్యత లేనివిగా ఉన్నప్పటికీ 'అశ్లీలత' నేరం కిందకు రావని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్? 294 కింద ట్రయర్? కోర్టు తనకు విధించిన శిక్షను హైకోర్టు సమర్థించడాన్ని సవాల్? చేస్తూ ఓ వ్యక్తి సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్? సంజయ్? కరోల్?, జస్టిస్? విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం, "కేవలం తిట్టడం లేదా అసభ్య పదజాలం వాడడం మాత్రమే ఐపీసీ సెక్షన్ 294 కింద అశ్లీలత నేరంగా మారదు" అని పేర్కొంది. "ఒక మాటను అశ్లీలమైనదిగా పరిగణించాలంటే, అది కామ ప్రకోపాన్ని కలిగించేదిగా, కామవాంఛలను రేకెత్తించేదిగా ఉండాలి. దానిని వినే లేదా చూసే వారి మనస్సులను భ్రష్టు పట్టించేలా, చెడగొట్టేలా ఉండాలి. ఈ ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తే, ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలన్నీ నిజమేనని పూర్తిగా అంగీకరించినప్పటికీ, ఆ మాటలను అశ్లీలమైనవిగా పరిగణించలేము. ఇలాంటి మాటలు ఎంత దూషణతో కూడినవి, వినడానికి వీలులేనివి లేదా సభ్యత లేనివి అయినప్పటికీ, ఇవి ఐపీసీ సెక్షన్? 294 (బి) పరిధిలోకి రావు" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "ఈ బూతు మాటలు, అసభ్య పదజాలం వాడకం వల్ల బహిరంగ ప్రదేశంలో ఇతరులకు, ముఖ్యంగా ఫిర్యాదుదారునికి తీవ్ర అసౌకర్యం లేదా ఇబ్బంది కలిగిందని ఎక్కడా రుజువు కాలేదు. ఈ సెక్షన్‌కు ఇది అత్యంత కీలకమైన నిబంధన. ఇది లేనప్పుడు, ఐపీసీ సెక్షన్ 294 (బి) కింద నేరం జరిగినట్లు పరిగణించలేము" అని ధర్మాసనం స్పష్టం చేసింది.

**కేసు నేపథ్యం**

తమిళనాడులో 2017 ఆగస్టులో ఒక వ్యవసాయ భూమి గురించి వివాదం చెలరేగింది. ఆ సమయంలో పిటిషనర్?కు, అతడి బావమరిదికి మధ్య వాగ్వాదం జరిగింది. రెండు రోజుల తర్వాత, అదే భూమి విషయమై మేనల్లుడితో పిటిషనర్ మళ్లీ గొడవ పడ్డాడు. దీనితో ఆయన బావమరిది జోక్యం చేసుకున్నాడు. కోపంతో పిటిషనర్? తన బావమరిదిని అసభ్య పదజాలంతో, కులం పేరుతో దూషించాడు. దీనితో ట్రయల్ కోర్టు ఐపీసీ సెక్షన్? 294 (బి) అశ్లీలత, సెక్షన్ 326 (తీవ్రంగా గాయపరచడం), 506 (ఐఐ) (క్రిమినల్ బెదిరింపు)తో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద దోషిగా తేల్చింది. దీనితో పిటిషనర్? మద్రాస్? హైకోర్టును ఆశ్రయించారు. మద్రాస్? హైకోర్టు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఆరోపణల నుంచి పిటిషనర్?ను నిర్దోషిగా విడుదల చేసింది. కానీ ఐపీసీ సెక్షన్ల కింద విధించిన శిక్షలను మాత్రం సమర్థించింది. ఈ నేపథ్యంలోనే సదరు పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**పోక్సో దుర్వినియోగం**

మరో కేసు విచారణ సందర్భంగా, పరస్పరం ప్రేమించుకున్న అమ్మాయి, అబ్బాయి కలిసి వెళ్లిపోకుండా రాష్ట్రం ఎలా అడ్డుకోగలదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. యుక్త వయసులో పరస్పర సమ్మతితో ఏర్పడే ప్రేమ సంబంధాలపై పోక్సో (గాజూగా) చట్టం నిబంధనల్ని దుర్వినియోగం చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయని సర్వోన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక దోపిడీని అరికట్టేందుకు తీసుకొచ్చిన చట్టాన్ని ప్రతి ప్రేమ వ్యవహారానికి వర్తింపజేయడం సరైనదేనా? అని ప్రశ్నించింది. న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం, యుక్తవయస్కుల గోప్యత హక్కులకు సంబంధించిన కేసును సుమోటోగా విచారణ చేస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు అత్యంత సున్నితమైన దశ అని, ఈ వయసులో యువతలో సహజంగానే ఆకర్షణలు, భావోద్వేగాలు, ప్రేమ సంబంధాలు ఏర్పడుతుంటాయని కోర్టు వ్యాఖ్యానించింది.

## ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు



ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ)తో ఇకపై రామ్, రహీమ్, రాబిన్‌లకు సమాన హక్కులు లభిస్తాయని మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఆదివారం యూసీసీ ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. మధ్యప్రదేశ్ కేబినెట్ ఉమ్మడి పౌర స్మృతి బిల్లు, 2026కు ఏకగ్రీవంగా, హృదయపూర్వకంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నా కేబినెట్ సహచరులకు, మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. రాజ్యాంగబద్ధమైన సమానత్వానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ బిల్లు చారిత్రక భారతీయ సంస్కృతికి, విలువలకు కట్టుబడి ఉంది. జులై 20 నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ఈ యూసీసీ బిల్లును ప్రవేశపెడతాం."

**ప్రజల మద్దతుతోనే!**

ఉమ్మడి పౌర స్మృతికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోందని, రాష్ట్ర జనాభాలో 93 శాతం కంటే ఎక్కువ మంది ఈ చట్టానికి మద్దతు ఇస్తున్నారని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. ముస్లిం సమాజం నుంచి వచ్చిన ఫీడ్?బ్యాక్?కు సంబంధించిన డేటాను ప్రస్తావిస్తూ, ఆ సమాజంలోని మెజారిటీ మహిళలు ఈ యూసీసీ చట్టానికి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "మా డేటా ప్రకారం, 80 శాతం మంది ముస్లిం మహిళలు, 40 శాతం ముస్లిం పురుషులు ఒకే విధమైన ఉమ్మడి చట్టం ఉండాలని విశ్వసిస్తున్నారు. మాకు 3 కోట్ల సందేశాలు (గామీ) వచ్చాయి. మేము ప్రింట్?, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా కూడా ప్రజాభిప్రాయాన్ని సేకరించాం. నేను స్వయంగా వివిధ ర్యాలీలు, సభల ద్వారా ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలను కోరాను. ఏప్రిల్? 24న ఒక ఏడుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అందరి నుంచి సూచనలను ఆహ్వానించాం. యూసీసీ ఇప్పటికే అమలులో ఉన్న రాష్ట్రాలపై కూడా మేము అధ్యయనం చేశాం. మాకు మొత్తం 9.58 లక్షల సూచనలు వచ్చాయి. రాష్ట్రంలోని 93.54 శాతం మంది ప్రజలు ఈ చట్టానికి మద్దతు ఇచ్చారు" అని సీఎం మోహన్ యాదవ్ అన్నారు. సమాజంలోని వివక్షను తొలగించడానికి, అన్ని వర్గాలను ఒకే చట్టపరమైన ఛత్రం కిందికి తీసుకురావడానికి ఈ యూసీసీ చట్టాన్ని రూపొందించినట్లు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. "సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభించేలా చూస్తామని మేము సంకల్పం తీసుకున్నాం. అది రామ్ అయినా, రహీమ్ అయినా, రవీందర్ అయినా, రాబిన్ అయినా- ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలి" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్?పై విమర్శలు

"కమిటీ ముందు బీజేపీ, ఆమ్? ఆద్మీ పార్టీ, వామపక్ష పార్టీలు తమ అభిప్రాయాలను వెల్లడించాయి. కానీ ప్రతి అంశాన్ని హిందూ-ముస్లిం, ఓటు బ్యాంకు రాజకీయాల కోణంలో చూసే కాంగ్రెస్ మాత్రం తన అభిప్రాయాలు చెప్పకుండా దూరంగా ఉంది" అని ముఖ్యమంత్రి విమర్శించారు. వివాహం, సహజీవనం, దత్తత, సరోగసీ, ఏఆర్?టీ ద్వారా జన్మించిన పిల్లలందరికీ ఈ చట్టం సమాన చట్టపరమైన హోదాను కల్పిస్తుందని యాదవ్? పేర్కొన్నారు.

గిరిజనులకు మినహాయింపు

మధ్యప్రదేశ్?లో యూసీసీ ముసాయిదాను రూపొందించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీకి సుప్రీంకోర్టు రిటైర్డ్? జడ్జి జస్టిస్? రంజనా ప్రకాశ్? దేశాయ్ నేతృత్వం వహించారు. ఈ కమిటీ ఇటీవల ముఖ్యమంత్రికి తన నివేదికను సమర్పించింది. షెడ్యూల్? తెగలను (ఆదివాసీలను) దీని పరిధి నుంచి మినహాయించాలని ఈ నివేదిక సిఫారసు చేసింది. దీనితో ఈ ఉమ్మడి పౌర స్మృతి ముసాయిదా బిల్లులో గిరిజన వర్గాన్ని మినహాయించారు. ఈ ప్రతిపాదిత బిల్లులో వివాహం, విడాకులు, భరణం, వారసత్వం, సహజీవనం, దత్తత, వారసత్వం వంటి పలు అంశాలను చేర్చారు. ఈ బిల్లు ప్రకారం, ఇకపై వివాహ నమోదు తప్పనిసరి. పురుషులకు వివాహ వయస్సు 21 ఏళ్లు, మహిళలకు 18 ఏళ్లు నిండాలి. మహిళా సాధికారత, సామాజిక సామరస్యం, జాతీయ ఐక్యతను బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లుకు, రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని అన్ని పార్టీలకు సీఎం పిలుపునిచ్చారు.

## నాగాలాండ్‌లో కొండచరియలు విరిగిపడి 8మంది మృతి

నైరుతి రుతపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 30 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాబోయే వారం రోజు పాటు ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. నాగాలాండ్ మోన్ జిల్లాలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడి 8 మంది మృతి చెందారు. డజన్ల కొద్ది గల్లంతయ్యారు. పది నుంచి పదిహేను ఇళ్లు దెబ్బతినగా శిథిలాల కింద మరింత మంది ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ సిబ్బంది సహాయ చర్యలను ముమ్మరం చేశాయి. నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతున్నట్లు తెలుస్తోంది. భారీ వర్షాల కారణంగా అసోం గువాహటిలోని ఖార్ఘులి ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండ పైభాగంలో ఉన్న ఓ రక్షణ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. పశ్చిమ బెంగాల్‌లో కూడా రాబోయే రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. డార్జిలింగ్, కాలింపాంగ్, జల్‌పాయ్‌గుడీ , అలీపుర్‌దువార్, కూచ్ బెహర్ జిల్లాల్లో తీస్తా, తోర్సా, జల్దఖా, రైడక్ నదుల నీటిమట్టాలు ప్రమాదకరంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.

హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని శిమ్లా వాతావరణ కేంద్రం 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. దీంతో అన్ని ప్రభుత్వ శాఖలు అప్రమత్తమయ్యాయి. వాతావరణ కేంద్రం చంబా, కాంగ్రా, మండి, సిర్మౌర్, కులు జిల్లాలకు రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. శనివారం సాయంత్రం నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ధర్మశాలలో అత్యధికంగా 82.2 మి.మీ వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ లెక్కల ప్రకారం, ఒక రోజులో 115.6 నుంచి 204.5 మి.మీ మధ్య కురిసే వర్షాన్ని 'చాలా భారీ వర్షం'గా, 204.5 మి.మీ కంటే ఎక్కువ కురిసే వర్షాన్ని 'అత్యంత భారీ వర్షం'గా పరిగణిస్తారు. ప్రజలు అనవసర ప్రయాణాలను నివారించాలని, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే రాష్ట్ర అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1070 లేదా జిల్లా అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్ 1077 ను సంప్రదించాల్సిందిగా అధికారులు కోరారు. ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. హరిద్వార్ జిల్లాలో పిడుగులు పడి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఎడతెరిపి లేని వానలు, కొండచరియలు విరిగిపడిన వంటి ఘటనలతో రాష్ట్రవ్యాప్తంగా 84 రహదారులు దెబ్బతిన్నాయని అధికారులు తెలిపారు. కుంభవృష్టి వర్షాలకు రిస్పానా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఫలితంగా దాలన్‌వాలా సహా పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. రానున్న కొన్ని రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఉత్తరాఖండ్‌లోని 10 జిల్లాలకు అధికార యంత్రాంగం రెడ్, ఆరెంజ్ అలెర్ట్‌లు జారీ చేసింది. అటు జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు పెను విషాదాన్ని నింపాయి. సరిహద్దు జిల్లాలైన పూంచ్, రాజౌరీలో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 17 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వరదల్లో చిక్కుకున్న పలువురిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా రక్షించారు. ఆకస్మిక వరదలకు ఇళ్లు, కార్లు, రహదారులు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలకు చినాబ్ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. భారీగా వరద వచ్చి చేరుతుండటంతో సలాల్ డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యామ్ నుంచి చినాబ్ నది పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహిస్తోంది. జమ్మూకశ్మీర్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల దృష్ట్యా సీఎం ఒమర్ అబ్దుల్లా తన దిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. వరద ప్రభావిత జిల్లాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పహల్గామ్, బల్తాల్ మార్గాల్లో అమర్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. అమర్‌నాథ్ యాత్ర అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ప్రధాన రహదారుల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. బల్తాల్, నున్వాన్, చందన్‌వాడి బేస్ క్యాంపులతో పాటు జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి భక్తులు ముందుకు వెళ్లకుండా నిషేధం విధించారు. ప్రతికూల వాతావరణం కారణంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మాతా వైష్ణోదేవి యాత్రను కూడా అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు.

# పోలవరం ప్రాజెక్టు పూర్తికి
# 43 అంశాలతో చెక్ లిస్ట్

పోలవరం ప్రాజెక్టును 2027 మార్చికి పూర్తిచేసే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికారులు సూక్ష్మస్థాయి ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో భాగంగా మొత్తం 43 అంశాలను గుర్తించారు. వీటి పూర్తికి ఇంకా 8 నెలలే గడువుంది. వీటిలో ప్రధాన డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2 పూర్తిచేయడంలో ఇంకా వివిధ దశలు ఉన్నాయి. డిజైన్లు, అవసరమైన మెటీరియల్ సమీకరణ, స్పిల్ వే సుందరీకరణ, ఎడమ, కుడి కాలువలతో అనుసంధాన పనులు, పోలవరం స్పిల్ వేకు సమాంతరంగా ఎడమ, కుడి గట్టులను కలిపేలా ఐకానిక్ వంతెన, కేబుల్ వంతెన నిర్మించాలి.

దీంతోపాటు కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు, ఆ రెండు కాలువల్లో మిగిలి ఉన్న పనులు సహా మొత్తం 43 అంశాలను సూక్ష్మ ప్రణాళికలో పొందుపరిచారు. ప్రధాన డ్యాంలో డిజైన్ల పెండింగ్ అంశాల నుంచి అన్నింటికీ స్థానం కల్పించారు. ఇందులో ప్రధాన డ్యాంతో పాటు అనుబంధ పనుల ప్రణాళిక ఈ విధంగా ఉంది.



వీటిలో గ్యాప్ 1, గ్యాప్ 2 డ్యాంల నిర్మాణం పూర్తిచేయడమే అన్నింటికన్నా ముఖ్యమైన లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్యాప్ 2 డ్యాంలో కుడి డ్యాం అబెట్‌మెంట్ పనులకు డిజైన్లు సమర్పించారు. జులై నెలాఖరుకు వీటికి అనుమతులు వస్తాయని భావిస్తున్నారు. ఇదే డ్యాంకు సంబంధించి ప్రస్తుతం ం23.32 మీటర్ల స్థాయి వరకే అనుమతులు లభించాయి. ఆపైన ం53.32 మీటర్ల వరకు డిజైన్లను కేంద్ర జలసంఘానికి సమర్పించారు. ఈ నెలలో వీటి అనుమతులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు గ్యాప్ 2 ప్రధాన డ్యాంలో 80 మీటర్ల చైనేజి నుంచి 1450 మీటర్ల చైనేజి వరకు పనుల తీరుపై అధికారులు సంతృప్తిగా ఉన్నారు. ప్రస్తుతం ం17 మీటర్ల స్థాయి నుంచి ం23.32 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. జులై నెలాఖరుకు గ్యాప్ 2 డ్యాం మొత్తం ఈ స్థాయికి తీసుకొచ్చి ం53.32 మీటర్ల ఎత్తుకు పనులు మొదలు పెట్టాలి. ం23 మీటర్ల స్థాయికి పనులు పూర్తయితే గోదావరి సీపేజీ నీటి నుంచి కూడా పనులకు ఇబ్బంది లేకుండా మిగిలిన పై భాగం సులభంగా చేసుకోవచ్చనేది ఉద్దేశం. గ్యాప్ 1 డ్యాం నిర్మాణం ం33 మీటర్ల వరకు పూర్తయింది. ఆ పై నుంచి ం53.32 మీటర్ల వరకు పనులు చేపట్టారు. ఇది 2027 మార్చి నాటికి పూర్తిచేయాలనేది లక్ష్యం. మరోవైపు ప్రధాన డ్యాం గ్యాప్ 1, 2 పూర్తిచేసేందుకు ఇంకా మెటీరియల్ అవసరం. అంటే 8.75 లక్షల క్యూబిక్ మీటర్ల మేర మట్టి మొత్తమ్మీద అవసరం అనుకుంటే ఇప్పటివరకు 2.66 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 2.54 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం వద్ద సిద్ధంగా ఉంది. కావాల్సిన మట్టిలో జులై నెలాఖరుకు మరో 1.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి సమీకరిస్తారు. 2027 జనవరి నాటికి 2.05 లక్షల క్యూబిక్ మీటర్లు సిద్ధం చేయనున్నారు. 49.20 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం. ఇప్పటివరకు 8.70 లక్షల క్యూబిక్ మీటర్లు వినియోగించారు. 13.10 లక్షల క్యూబిక్ మీటర్లు డ్యాం క్షేత్రం వద్ద సిద్ధంగా ఉంది. 2026 డిసెంబర్ నాటికి దశలవారీగా మిగిలిన రాయి కూడా సమీకరిస్తారు.

### గేట్ల ఆపరేషన్ షెడ్యూల్

పోలవరం ప్రాజెక్టు ప్రారంభించే సమయానికి గేట్ల ఆపరేషన్ షెడ్యూల్ సిద్ధంగా ఉంచుకోవాలి. ఐఐటీ రూర్కీ నిపుణులు ఈ ప్రణాళికను ప్రిపేర్ చేస్తున్నారు. 2026 డిసెంబర్‌కు సిద్ధం చేయాలనేది లక్ష్యం. మరోవైపు గ్యాంట్రీ, గేట్లకు సంబంధించి పెండింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ సంవత్సరం చివరికి పూర్తిచేస్తారు. గేట్ల నిర్వహణకు స్కాడా వ్యవస్థతో పాటు కంట్రోల్ రూం ఏర్పాటు పనులూ సాగుతున్నాయి. అప్రోచ్ ఛానల్?, స్పిల్ ఛానల్ పెండింగ్ పనులతో పాటు పైడిపాక కొండవద్ద గ్యాప్‌ను పూడ్చేయాలని భావిస్తున్నారు. ఈ అంశం పోలవరం ప్రాజెక్టు అథారిటీ పరిశీలనలో ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌లో మరో బంగారు గని

-మొదటిపేజీ తరువాయి

బంగారు గనులను మళ్లీ తెరిపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చకచకా అడుగులు వేస్తోంది. పేరుకు తగ్గట్లుగానే అనంతపురం - కర్నూలు సరిహద్దుల్లో వజ్రాలు పుడుతుంటాయి. అందుకే వానాకాలం రాగానే స్థానికులు వజ్రాల వేట సాగిస్తుంటారు. అయితే డైమండ్స్ లభ్యమయ్యే ప్రాంతంలోనే బంగారు గనులు ఉండటం విశేషం. మనమూ ఓసారి రామగిరి బంగారు గనులకు వెళ్లి చరిత్రను తెలుసుకుందాం రండి! అప్పట్లో అనంతపురం జిల్లా కాగా ఇప్పుడు శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోకి వచ్చింది. ఆర్?జీఎఫ్?లో బ్రిటిష్ కాలంలోనే తవ్వకాలు మొదలయ్యాయి. తెల్లదొరలు దేశాన్ని విడిచి వెళ్లిపోయాక కొన్నేళ్లపాటు రామగిరి బంగారు గనులు మూతపడ్డాయి. ఆ తర్వాత 1973 మార్చి 15న భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థకు ప్రభుత్వం 461 ఎకరాల భూములను మైనింగ్ లీజ్‌కు ఇచ్చింది. బీజీఎమ్?ఎల్? 2001 వరకు రామగిరిలో భారీగా పసిడి ఉత్పత్తి చేసింది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి వారి బతుకులు బంగారమయ్యాయి.



### ఇదీ రామగిరి బంగారం కథ

కట్ చేస్తే సీన్ మారిపోయింది. భారీ యంత్రాలతో కార్మికులతో కళకళలాడిన ప్రాంతం ఒక్కసారిగా వెలవెలబోయింది. దీనికి కారణమేంటో తెలుసా? గోల్డ్ ఉత్పత్తి వ్యయం పెరగడమే. అవును, అప్పట్లో గ్రాము బంగారు రూ. 4,800 ఉండేది. అయితే దాన్ని వెలికితీసేందుకు రూ. 10 వేలకు పైగా ఖర్చయ్యేది. ఆ నష్టాన్ని భరించలేకే బీజీఎమ్?ఎల్ 2001లో రామగిరి గనులు మూసివేసింది. పరిశ్రమ మూతపడ్డాక కార్మికుల జీవితాలు తలకిందులయ్యాయి. ఉద్యోగాలు లేకపోయినా రామగిరిని వదల్లేకపోయారు! గనులను మూసేసిన బీజీఎమ్?ఎల్ సంస్థ యంత్రాలను, అప్పటివరకు తవ్విన టన్నుల కొద్దీ మట్టిని అలాగే వదిలేసింది. అక్కడ మిగిలిన మట్టి దిబ్బలనే కార్మికులు జీవనోపాధిగా మార్చుకున్నారు. ఎంతో కష్టపడి కడిగి బంగారం తీసి వాటినే అమ్ముకుంటూ బతుకు బండిని లాగుతున్నారు.

### జేబులు నింపుకున్నారన్న విమర్శలు

ఇక్కడ ఉన్న యంత్రాలపై, విలువైన మట్టిపై వైఎస్సార్సీపీ నాయకుల కన్నుపడింది. గత జగన్ సర్కార్ తుక్కును విక్రయించడానికి వేలం నిర్వహించింది. ఇదే అదనుగా స్థానిక వైఎస్సార్సీపీ నేతలు తమ వారిని రంగంలోకి దించారు. యంత్రాలతో పాటు వెయ్యికి పైగా టిప్పర్ల మట్టిని తరలించుకుపోయి జేబులు నింపుకున్నారన్న విమర్శలున్నాయి. రామగిరి బంగారు గనులను పునరుద్ధరించి స్థానికులకు ఉపాధి కల్పించాలంటూ స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత 15 ఏళ్లుగా కృషి చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికీ అభ్యర్థించారు. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన అక్రమాలపైనా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ క్రమంలో నిక్షేపాలను వెలికి తీసి ఖనిజాభివృద్ధి చేయాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు ఉత్పత్తి విస్తరణను ప్రారంభించగా ఇప్పుడు రామగిరి బంగారు గనులపై ఫోకస్ పెట్టింది. జీఎస్?ఐతో సర్వే చేయించింది. జొన్నగిరిలో ప్రస్తుతం టన్నుకు ఒక గ్రాము బంగారం మాత్రమే వస్తుండగా రామగిరిలోని 5 వేల ఎకరాల్లో టన్ను మట్టికి 3.6 గ్రాముల బంగారం ఉన్నట్టు నివేదిక ఇచ్చింది. ఇటీవల మంత్రి కొల్లు రవీంద్ర కూటమి నాయకులతో కలిసి రామగిరిలో బంగారు గనులను పరిశీలించారు. ఆర్‌జీఎఫ్‌లో బంగారం ఉత్పత్తి కోసం టెండర్లు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేసినట్లు ప్రకటించారు.

# జనసేన విస్తరణకు పక్కా ప్లాన్
## బూత్ కమిటీలతో రెడీ అవుతున్న కేడర్

**కాకినాడ :** జనసేన పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే వ్యూహానికి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా పార్టీని పోలింగు బూతు స్థాయిలో బలపేతం చేయాలనే నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. 2014లో పార్టీ ప్రారంభించిన నుంచి జనసేనాని సెంట్రిక్ గానే పార్టీ కార్యకలాపాలు నడిచాయి. మధ్యలో కొందరు కార్యకర్తలు పార్టీలో చేరిన క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణపై ఇప్పటివరకు ఫోకస్ చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి ఆదరణ ఉన్నప్పటికీ పోలింగు బూతు స్థాయిలో ఓటర్లను సమన్వయం చేసే కేడర్ లేక జనసేన బలం కొంతవరకే పరిమితం అన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జనసేన పార్టీకి పోలింగు బూతు లెవల్ లో కమిటీలు వేయాలని పవన్ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో వాటా పొందుతోంది. స్థానిక ఎన్నికల్లో కూడా జనసేనకు ప్రాతినిధ్యం పెరగాలని, క్షేత్రస్థాయి కార్యకర్తలకు స్థానికంగా గౌరవం దక్కాలంటే స్థానిక ఎన్నికల్లో గెలవడం అత్యావసరమని జనసేనాని భావిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇటీవల పార్టీలో చేరికల కమిటీని నియమించడంతోపాటు పార్టీలో తొలి నుంచి కష్టపడిన కార్యకర్తలను గుర్తించేందుకు మరో కమిటీని నియమించారు. ఈ విధంగా పార్టీని బలోపేతం చేయడానికి పవన్ దశలవారీగా చర్యలు తీసుకుంటుండటం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది. జనసేన పార్టీ స్థాపించి ఇప్పటికి 12 ఏళ్లు అవుతోంది. ఈ పుష్కర కాలంలో పార్టీ విస్తరణపై పవన్ ఎప్పుడు ఇంతలా దృష్టి పెట్టలేదని అంటున్నారు. దీంతో వచ్చే మూడు నెలలో జనసేన పార్టీ భవిష్యత్తు కీలక మలుపు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇంకా మరో మూడేళ్లు పదవీ కాలం ఉండటం, స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉండే అంచనాలు వ్యక్తమవుతుండటంతో జనసేనాని వ్యూహం సత్ఫలితాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారుఈ నేపథ్యంలో జనసేన కేడర్ లో జోష్ కనిపిస్తోంది. అదే సమయంలో ఇతర పార్టీల నుంచి పదవుల ఆశతో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు జనసేనలో చేరే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తంగా జనసేనాని వ్యూహానికి తగినట్లు పార్టీని రాష్ట్రంలో 175 నియోజకవర్గాలకు విస్తరించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. స్థానిక ఎన్నికల లోగా 175 నియోజకవర్గాల్లోనూ బూత్ కమిటీలు నియమించాలనే లక్ష్యంతో జనసేన నేతలు పావులు కదుపుతున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఈ బూతు కమిటీలే పార్టీకి కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఈ పరిణామం ఒక విధంగా విపక్షంతోపాటు కూటమిలోని ప్రధాన పార్టీలు అప్రమత్తం అవ్వాల్సిన పరిస్థితులు సూచిస్తున్నాయని వ్యాఖ్యానిస్తున్నారు

## అభివృద్ధి చేస్తున్నారా? స్కామ్ చేస్తున్నారా?

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక అంశాలు సహా అన్ని కీలక పనులు పూర్తి చేసిందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తయ్యేలా ఈపీసీ ఒప్పందాలు అమలు చేసి, జూన్ 2024 నాటికి 3 పోర్టుల నిర్మాణంలో గణనీయ పురోగతి సాధించిందని వివరించారు.

"రామాయపట్నం పోర్టు సాధించిన గణనీయ పురోగతి వల్లే ఆర్థికాభివృద్ధికి నిదర్శనాలుగా నిలిచిన కొన్ని ప్రాజెక్టుల్లో బీపీసీఎల్ ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ, పెట్రోకెమికల్ సముదాయం, ఇండోసోల్ సోలార్ గిగా స్థాయి తయారీ కేంద్రం ఉన్నాయి. బీపీసీఎల్ ప్లాంట్ పోర్టుకు సమీపంలోనే 9-12 ఎంఎంటీపీఏ శుద్ధి సామర్థ్యంతో, రూ.లక్ష కోట్లకు పైగా అంచనా పెట్టుబడితో ఏర్పడుతోంది. ముడి చమురును దిగుమతి చేసుకునే పనిలో పోర్టు లోతైన జల సామర్థ్యాన్ని ఇది వినియోగించుకోనుంది.

ఇండోసోల్ కేంద్రాన్ని పూర్తిస్థాయి సమీకృత "క్వార్ట్జ్-టు-మాడ్యూల్" వ్యవస్థగా రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ముడి పదార్థాల దిగుమతి, పూర్తి అయిన సోలార్ మాడ్యూళ్ల ఎగుమతి సమర్థంగా సాగాలంటే లోతైన జలాలు ఉన్న రామాయపట్నం పోర్టు సమీపం అత్యంత కీలకం. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ కూడా రామాయపట్నం పోర్టులో 2 బెర్త్‌లను అభివృద్ధి చేస్తోంది. కడప జిల్లాలో నిర్మిస్తున్న సమీకృత ఉక్కు కర్మాగారానికి అవసరమైన ఇనుప ఖనిజం, కోకింగ్ బొగ్గు వంటి భారీ ముడి పదార్థాల నిర్వహణే వీటి ప్రధాన ఉద్దేశం" అని తెలిపారు.

### రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం

ఈ ప్రాజెక్టులన్నీ వేలాది మందికి ఉపాధి కల్పించడంలో, రాష్ట్ర సొంత ఆదాయాలు పెరగడంలో భారీగా దోహదపడుతున్నాయని చెప్పారు. "రామాయపట్నం పోర్టు అభివృద్ధి వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయం గణనీయంగా పెరగడం వంటి ఎన్నో ఆర్థిక ప్రయోజనాలు ఉన్నా, టీడీపీ ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఒక్కటే. రామాయపట్నం పోర్టును కుంభకోణంగా మార్చి, టీడీపీ పెద్దలకు నగదు ప్రవాహాలు సృష్టించే మార్గం. ప్రభుత్వం రూ.4,929 కోట్లు ఖర్చు చేస్తున్న పోర్టును, ప్రైవేట్ పక్షాలు కేవలం రూ.1,500 కోట్లు ముందస్తు చెల్లింపుగా ఇచ్చే విధంగా అప్పగిస్తోంది. దీని వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా నష్టం జరుగుతోంది. రూ.3,500 కోట్లకు పైగా అప్పు చెల్లింపుల భారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది. ఇదెక్కడి ఆర్థిక శాస్త్రం చంద్రబాబూ?" అని వైఎస్ జగన్ నిలదీశారు.

## అమరావతి ఓఆర్ఆర్‌లో మరో కోత

-మొదటిపేజీ తరువాయి

వచ్చే వాహనాలకు మరొకటి చొప్పున ఈ సొరంగాలు ఉంటాయి.

వీటిలో ఒకవైపు నాలుగు, మరోవైపు మరో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి వీలుగా మొత్తం 8 లైన్ల రహదారి ఉండేలా సొరంగాలు ఉండాలని అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఓఆర్?ఆర్? ప్రస్తుతం 6 వరుసలతో నిర్మించనున్నారు. భవిష్యత్‌లో 8 వరుసలుగా విస్తరించినా ఇబ్బంది లేకుండా సొరంగాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపారు. అయితే 8 లైన్ల రహదారులు నిర్మించేలా సొరంగాలు అవసరం లేదని, ఆరు వరుసల రహదారులకు అనుగుణంగా తవ్వితే చాలంటూ ఎన్?హెచ్?ఐ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. గతంలో పంపిన ప్రతిపాదనల్లో మార్పులు చేసి పంపాలని కోరారు. ఇలా చేస్తే ఓఆర్?ఆర్?ను 6 లైన్ల నుంచి 8 వరుసలుగా విస్తరించాలంటే మూడు టన్నెల్స్ వద్ద సాధ్యం కాదు. కొత్త టన్నెల్స్ నిర్మాణ ఖర్చు ఎక్కువవుతుంది. అధికారులు ఇవేవీ పట్టించుకోకుండా ప్రాజెక్ట్ వ్యయం తగ్గింపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. ఓఆర్ఆర్‌కు తొలుత రూ.38,450 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఆ తర్వాత ఇందులో తెనాలి సమీపంలో ఓఆర్ఆర్ నుంచి చెన్నై- కోల్‌కతా హైవేలో కాజ వద్దకు చేరుకునేలా ఆరు లైన్లతో 17.5 కిలోమీటర్లు నిర్మించాలనుకున్న అనుసంధాన రహదారి - స్పర్ రోడ్ ప్రతిపాదనను తొలగించారు. ఓఆర్ఆర్‌కు ఇరువైపులా రెండేసి వరుసలతో సర్వీస్ రోడ్లు నిర్మించేలా ప్రతిపాదిస్తే ఇందులో బయటి వైపు సర్వీస్ రోడ్‌ను తొలగించి, లోపలి వైపు సర్వీస్ రోడ్‌కే సమ్మతించారు. ఇలాంటి కోతలతో ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.32,000ల కోట్లకు తగ్గించారు.

## వ్యూహం మార్చుకుంటున్న వైసీపీ?
## ఐ ప్యాక్ స్థానంలో కపిల్ సాహు



**విజయవాడ :** 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ 'సరికొత్త వ్యూహం'తో ముందుకు వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. కూటమిలోని మూడు పార్టీలు మళ్లీ కలిసికట్టుగా పోటీ అంటుండటంతో తమ గెలుపునకు సరైన వ్యూహం అవసరమని వైసీపీ గుర్తించిందని చెబుతున్నారు. దీంతో కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం వచ్చిందని చెబుతున్నారు. ప్రధానంగా పార్టీకి ఇప్పటివరకు రాజకీయ వ్యూహాలు అందిస్తున్న 'ఐ-ప్యాక్'ను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐ ప్యాక్ స్థానంలో తమిళనాడులోని టీవీకే పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన కపిల్ సాహును వ్యూహకర్తగా నియమించుకోవాలని వైసీపీ భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ సన్నాహాలు మొదలుపెట్టినట్లేనని అంటున్నారు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి ఎదుర్కొన్న వైసీపీ మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం అనేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో ప్రధానమైనది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఒకటి అయితే, రెండోది పార్టీకి సరైన ఎన్నికల వ్యూహాలు అందించే బృందంగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహాకర్త ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ బృందంలోని రిషిరాజ్ సింగ్ వ్యూహాలతో బోల్తా కొట్టింది. అయితే ఈ సారి తమిళనాడులో టీవీకే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కపిల్ సాహు వైపు చూస్తోందని కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది.ప్రశాంత్ కిషోర్ బృందానికే చెందిన కపిల్ సాహు ప్రస్తుతం సొంతంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా డిజిటల్ ప్రచారంలో కపిల్ సాహుకు మంచి గుర్తింపు ఉందని చెబుతున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీకి రాజకీయ వ్యూహాలు అందించిన కపిల్ సాహు సైలెంట్ గా టార్గెట్ ను కొట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నికలకు ముందు ఎటువంటి అంచనాలు లేని టీవీకేని ఏకంగా ప్రభుత్వంలోకి తీసుకురావడానికి కపిల్ సాహు వ్యూహాలు బాగా పనికొచ్చాయని చెబుతున్నారు. రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను మట్టి కరిపించి టీవీకేను ఓటర్లకు చేరువ చేయడంలో కపిల్ సాహు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఇదే అంశం వైసీపీని ఆకర్షిస్తోందని అంటున్నారు. కూటమి పార్టీలు కలిసి వుంటే ఓట్లు చీలడం కష్టమనే అభిప్రాయంతో ఉన్న వైసీపీ.. కూటమికి విరుగుడుగా వ్యూహాలు రచించే సరైన స్ట్రాటజిస్టు కోసం అన్వేషిస్తున్న క్రమంలో కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. దీంతో ఆయనతో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కపిల్ సాహుతో ఒప్పందం కుదిరితే రిషిరాజ్ సింగ్ కు చెందిన ఐ-ప్యాక్ స్థానంలో కపిల్ సాహు సెల్ఫ్-ఎంప్లాయిడ్ బృందం తెరపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడాలా? అన్న ప్రశ్న పార్టీలో విస్తృతంగా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీకి మరమ్మతులు చేయకుండా ఏం చేసినా ఉపయోగం లేదనే వాదన బలంగానే వ్యక్తమవుతోందని చెబుతున్నారు.

# గోదావరి విషాదం బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి పరామర్శ

### మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

### వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి మృతదేహాలకు నివాళులు





**ఎటపాక, జూలై 19 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొమ్ము కొత్తగూడెం గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది. చేపల వేటకు వెళ్లి గోదావరి నదిలో మునిగి ఐదుగురు గిరిజనులు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో మృతి చెందిన గిరిజనుల కుటుంబాలను రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదివారం పరామర్శించారు. మృతుల భౌతిక కాయాలకు ఆమె పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు. మృతదేహాలను చూసి తీవ్ర భావోద్వేగానికి లోనైన ధనలక్ష్మి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ.. ఒకే గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు గోదావరిలో మునిగి చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, తక్షణమే ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, అవసరమైతే వారి తరఫున ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. బాధిత కుటుంబాల పరామర్శలో మాజీ ఎమ్మెల్యే వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల మహిళా నాయకురాలు గుడిమల్ల నాగలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు శీలం నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల దయాకర్, ఎస్టీ సెల్ నాయకులు చిచ్చడి రామారావు తదితర పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహానాడు ఆధ్వర్యంలో మాలల చైతన్య యాత్ర




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 19 (ప్రజాజ్యోతి)** కడప జిల్లాలోని మాలలను చైతన్యవంతులను చేయాలి, గ్రామ స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలన్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ గారి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల లో మాలల చైతన్య యాత్ర చేయాలని, ప్రతి వారం ఒక మాలపల్లె ను సందర్శించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం రాత్రి కడప జిల్లా, మైదుకూరు నియోజకవర్గం, బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని గొడ్లవీడు గ్రామాన్ని సందర్శించి, నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. బి.మఠం మండల అధ్యక్షులుగా ఉప్పులూరు బాలగురయ్య, గౌరవ సలహాదారుగా అయవారయ్య ను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జక్కుల కిరణ్ మాట్లాడుతూ విద్యతోనే అంటరానితనం అసమానతలు తొలగిపోయి సమాజంలో గౌరవం లభిస్తుందని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, జాతిలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. మరియు గ్రామంలోని పలు సమస్యలపై గ్రామస్తులతో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోటపోతుల విజయరాజు, జిల్లా గౌరవ సలహాదారు బండి బాలసుబ్బయ్య, కాశినాయన మండల అధ్యక్షులు మోటపోతుల యోహాను, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు జక్కుల కిషోర్, ప్రధాన కార్యదర్శి చాటకొండు విజయ్ ప్రతాప్ కార్తీక్, కిషోర్, శ్రీనివాస్, మస్తాన్ మరియు గొడ్లవీడు గ్రామం లోని మాలాలందరు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు బొలిశెట్టికి మంత్రి నిమ్మల రామానాయుడు పరామర్శ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 19.** ఇటీవల పితృ వియోగం పొందిన పోడూరు మండలం టీడీపీ నాయకులు బొలిశెట్టి మంగయ్యనాయుడును రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం వేడంగిలోని అయన నివాసానికి వచ్చి పరామర్శించారు. మంగయ్యనాయుడు తండ్రి గణేశ్వరరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు మంత్రి సంతాపం తెలిపారు. టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కుక్కల మునీంద్రరావు తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

## రసధుని సాహితీ పురస్కారానికి ఆచార్య అప్పాజోస్యుల ఎంపిక.



**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 19.** సాహిత్య రంగంలో విశేష కృషి కల్పిన విశిష్ట వ్యక్తులకు పాలకొల్లు లోని రసదుని సాహితీ సంస్థ ప్రతిఏటా ఇస్తున్న పెద్దిబొట్ల బ్రహ్మయ్య స్మారక రసధుని సాహితీ పురస్కారానికి ఈ ఏడాది ప్రకాశం జిల్లా చీరాలకు చెందిన కావ్య రచయిత శాస్త్రవేత్త భోధనాచార్యులు అయిన డాక్టర్ అప్పాజోస్యుల సత్యనారాయణ ను ఎంపిక చేసినట్లు రసధుని అధ్యక్షులు కొట్టి భాస్కరరావు ఆదివారం జరిగిన రసధుని పాలకవర్గ సమావేశంలో పాత్రికేయులకు వెల్లడించారు. ఈ నెల 26 ఆదివారం ఉదయం 10 గంటలకు పాలకొల్లులో లయన్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగే సాహితీ పురస్కార సభలో ఈ పురస్కారాన్ని అందజేస్తామని భాస్కరరావు తెలిపారు. గత 32 సంవత్సరాలుగా రసధుని పాలకొల్లు పరిసర ప్రాంతాలలో సాహితీ సేవలు అందచేస్తున్నదని ఆయన తెలిపారు. రసధుని సాహితీ సంస్థ గౌరవ అధ్యక్షులు పెద్ది బొట్ల లక్ష్మీనారాయణ వారి తండ్రిగారైన పెద్దిబొట్ల బ్రహ్మయ్య పేరున సమకూర్చిన మూల నిధితో 1997 నుండి ఈ సాహితీ పురస్కారాలు 22మంది పేరొందిన సాహితీ మూర్తులకు అందచెయ్యటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నెల 26న జరిగే సాహితీ పురస్కార సభకు రసదుని పాలకవర్గ సభ్యులు సభ్యులు సాహితీ ప్రియులు అభిమానులు విచ్చేసి జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకటరత్నం కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి ముచ్చర్ల వెంకట సత్యనారాయణ చల్లా అన్నపూర్ణేశ్వరరావు బొండాడ శ్రీకృష్ణ మూర్తి పుత్సల నాగలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దివాసుల ఐక్యతే హక్కుల రక్షణకు అస్త్రం రేపటి మహాగర్జనను విజయవంతం చేద్దాం

### పార్టీలకు అతీతంగా ఆదివాసులంతా ఏకమవ్వాలి

### -- జేఏసీ నాయకులు కుంజ అనిల్ జల్లి నరేష్...



**కూనవరం,జులై19( ప్రజా జ్యోతి )** రంపచోడ వరం జిల్లా కేంద్రంలో రేపు 20వ తేదీన 1/70 చట్టాన్ని పరిరక్షించాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధ రించి ప్రత్యామ్నాయ చట్టాన్ని ప్రకటించాలని, అరకు సభ సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,జరిగే “ఆదివాసి మహాగర్జన” సభను విజయవంతం చేద్దామని ఆదివాసి సమాజం స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలి రావాలని,ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్,చింతూరు డివిజన్ అధ్యక్షులు జల్లి నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి సమాజమంతా ఏకతాటిపై వచ్చి,ఏ రోజైతే సంఘటిత ఉద్యమాలకు పూనుకుంటామో ఆ రోజు మన హక్కులు చట్టాల జోలికి ఏ గిరిజనేతర విద్రోహ శక్తి మనల్ని అడ్డుకోబోదని,మన ఐక్యతే మన గెలుపుకు మొదటి మెట్టు అని అన్నారు. ఆదివాసి సమాజమంతా ఎవరికి వారే యమునా తీరే అన్న తరహాలో నా పార్టీ అది నీ పార్టీ ఇది అంటూ రంగురంగుల జండాల మోజులో పడి జాతికి జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించేలోపు అంతా జరిగిపోతుందని,ఇకనైనా ఏ పార్టీలో ఉన్న జాతి ఉద్యమాలకు ఏకతాటిపై రావాలని ఈ సందర్భంగా ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు.

## భక్త కనకదాసు భక్తి మార్గం... అందరికీ ఆదర్శనీయం

### ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

### హోళగుందలో వైభవంగా భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ

### మాదాసి, మాదారి కురువ రిజర్వేషన్ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తాం: వైకుంఠం జ్యోతి





**హోళగుంద, జూలై 19, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రంలో భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆధ్యాత్మిక ఉత్సాహం ఉట్టిపడేలా సాగిన ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, భక్త కనకదాసు భక్తి మార్గం అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. అలాగే స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు, మాదాసి, మాదారి కురువ రిజర్వేషన్ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, తగిన న్యాయం జరిగేలా శాయశక్తులా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,భక్తులకు మరియు గ్రామ పెద్దలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనకదాసు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మాకు భిన్నాభిప్రాయాలు లేవు!..

### కోరినప్రాంతంలో ఇంటిస్థలాలు ఇవ్వండి,పునరావాసం కల్పించండి !..

### పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులు!..



**వి.ఆర్.పురం,జులై19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**మాకు భిన్నాభిప్రాయాలు లేవు,మాకు తిరువూరులో పునరావాసం వద్దు, తూర్పు గోదావరి జిల్లాలో గోకవరంలో,లేదా ఏలూరుజిల్లా కొయ్యలగూడెం ప్రాంతంలో గాని పునరావసం కల్పించండని, వరరామచంద్రాపురం, గ్రామం పోలవరం ప్రాజెక్టు ముంపు నిర్వాసితులు నిన్న పోలవరం,జిల్లా కలెక్టర్ ని కలిసి, మాకు తిరువూరులో, భూములుని వాస గృహాలకు అనుకూలంగా లేవని వ్యవసాయ ,కూలీలుగా ఉన్నమాకు బ్రతుకు దేరువు లేదని, మంచినీళ్లు సౌకర్యం అందుబాటులో లేవని, మాకు ఆప్రాంతంలో పునరావాసం వద్దని మాకు తూర్పు గోదావరి జిల్లా,గోకవరంలో లేదా ఏలూరు జిల్లా కోయిలగూడెం పరిసర ప్రాంతంలో గాని పునరావాసం కల్పించవలసిందిగా వినతి పత్రం అందజేశామని, వివరించారు. వర రామచంద్రాపురం, గ్రామానికి చెందిన పోలవరం నిర్వాసితులు సుమారు 700 మంది సంతకాలతో కూడిన పి.డి.ఎఫ్,లు కలెక్టర్ కి అందజేశామని,పేర్కొన్నారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని కలెక్టర్లు కలిసిన గ్రామస్తులు తెలియజేశారు.

## గోదావరి విషాద బాధితులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

### సీపీఎం, గిరిజన సంఘం, జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం నేతల డిమాండ్



**ఎటపాక, జూలై 19 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలోని గొమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు శనివారం గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన నేపథ్యంలో, బాధిత కుటుంబాలను ప్రభుత్వమే పూర్తిగా ఆదుకోవాలని సీపీఎం గిరిజన సంఘం, జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని సీపీఎం ఎటపాక మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇరప అజయ్ కుమార్, జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు గొంది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలన్నీ అత్యంత నిరుపేద గిరిజన కుటుంబాలని, కూలి పనులపై ఆధారపడి జీవనం సాగించేవారని వారు పేర్కొన్నారు. మృతుల్లో ఇద్దరి కుటుంబాల్లో చిన్నారులు పూర్తిగా అనాథలుగా మారారని, వారి విద్య, పోషణ, భవిష్యత్తు బాధ్యతలను ప్రభుత్వమే చేపట్టి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నాయకులు మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పూనం వెంకట్రావు, కాకా లక్ష్మణ్, కొడమ్ జగదీష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చలో రంపచోడవరం.. ఆదివాసి హక్కుల కోసం గిరిజన గర్జన





### -- భారీగా తరలిరావాలని ఎంపీపీ పాయం రంగమ్మ పిలుపు”

**కూనవరం, జూలై 19: ప్రజా జ్యోతి** రంపచోడవరంలో ఈ నెల 20న జరగనున్న ఆదివాసి గిరిజన గర్జన సభను విజయవంతం చేయాలని కూనవరం మండల ఎంపీపీ పాయం రంగమ్మ పిలుపునిచ్చారు. సభకు ఆదివాసులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరుతూ మండలంలోని పెద్దార్కుర్, శబరి కొత్తగూడెం, కొండ్రాజుపేట, కొండాయిగూడెం, కరకగూడెం, పల్లూరు గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణలు, 1/70 చట్టం, జీవో నెం.3 అమలు, ఫిఫ్త్ షెడ్యూల్ హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కొండ్రాజుపేటకు చెందిన సోడే కన్నారావు మాట్లాడుతూ, “1/70 చట్టం ప్రస్తుతం ఐసీయూలో ఉన్న రోగిలా మారింది. ఆ చట్టాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఆదివాసిపై ఉంది” అని వ్యాఖ్యానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, తెలం తమ్మయ్య, మాజీ సర్పంచ్ కట్టం లక్ష్మి, కట్టి తమ్మయ్య, కట్టి హరినాథ్, మడకం పోద్దయ్య, మాజీ సర్పంచ్ గుజ్జ వెంకటమ్మ, గుజ్జ ప్రియాంక తదితరులు పాల్గొని గిరిజన గర్జన సభను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గుర్తుతెలియని వృద్ధురాలు మృతి



**హోళగుంద, జూలై 19, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండల కేంద్రం లోని కరెంటు ఆఫీసు ఎదుట సుమారు 65 నుండి 70 ఏళ్ల వయస్సు గల ఒక వృద్ధ మహిళ అనారోగ్యంతో మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్ తెలిపారు. మృతురాలి వివరాలు తెలియరాలేదనీ,ఆమెకు సంబంధించిన వివరాలు తెలిసిన వారు లేదా ఆమె కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే,హోళగుంద ఎస్ఐ సెల్ – 9121101161 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

## హోళగుందలో వరుణదేవుడి కరుణ

హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు...!



**హోళగుంద, జూలై 19, ప్రజా జ్యోతి న్యూస్ –** గత కొన్ని రోజులుగా చుక్క నీరు లేక, ఎండల తీవ్రతకు అల్లాడిపోతున్న హోళగుంద మండల ప్రజలకు, రైతన్నలకు ఎట్టకేలకు ఊరట లభించింది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన మోస్తరు వర్షం ఈ ప్రాంతంలో సరికొత్త ఆశలు చిగురింపజేసింది. గత కొద్దిరోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండటం చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందారు. వాన దేవుడి కరుణ కోసం మండల ప్రజలు, రైతులు స్థానిక ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు కూడా నిర్వహించారు. ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై, చల్లని గాలులతో కూడిన మోస్తరు వర్షం కురవడంతో ఒక్కసారిగా వాతావరణం ప్రశాంతంగా మారింది. ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం ప్రాణాధారంగా మారనుండటం తో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇదే విధంగా సమయానికి వర్షాలు సమృద్ధిగా కురిసి తమ పంటలు చేతికి వస్తాయనే నమ్మకంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారి సేవలో మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 19 (ప్రజా జ్యోతి)** బద్వేలు పట్టణంలోని 12 వార్డు శివానగర్ పోలేరమ్మ జాతర మహోత్సవంలో బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్,ఉమ్మడి కడప డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులను, స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేబ్రోలులో ముద్రగడ పద్మనాభం కు ఘన నివాళి

,జడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు ఆధ్వర్యంలో సంతాప సభ

భారీగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులు

ఆయన మృతి మెట్ట ప్రాంతానికి తీరని లోటు: నేతల ఆవేదన



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** కాపు ఉద్యమనేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి పట్ల గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో తీవ్ర సెంటిమెంట్, ఆవేదన వ్యక్తమయ్యాయి. ఆదివారం చేబ్రోలులోని స్థానిక సాయిబాబా గుడి వద్ద జడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు ఆధ్వర్యంలో ముద్రగడ పద్మనాభం సంతాప సభను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు, ముద్రగడ అభిమానులు మరియు గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. సంతాప సభ సందర్భంగా ఏర్పాటు చేసిన ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పలువురు ప్రముఖులు, నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా "ముద్రగడ అమర్ రహే", "ముద్రగడ జోహార్" అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం ప్రతిధ్వనించింది. కులమతాలకు అతీతంగా ప్రజల సమస్యల కోసం ఆయన చేసిన నిరుపమాన పోరాటాలను, చేబ్రోలు గ్రామంతో ఆయనకు ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా పలువురు వక్తలు గుర్తుచేసుకున్నారు.

**అన్ని వర్గాలకూ తీరని లోటు: జడ్పీటీసీ నాగలోవరాజు**

ఈ సందర్భంగా జెడ్పీటీసీ వులవకాయల నాగలోవరాజు మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం మరణం కేవలం ఒక సామాజిక వర్గానికే కాకుండా, అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. కాపు రిజర్వేషన్ల సాధన కోసం ఆయన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాగించిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పోలవరం ప్రాజెక్టు, పుష్కర కాలువ తవ్వకాలలో భూములు కోల్పోయిన పేద రైతుల పక్షాన నిలిచి ముద్రగడ చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. ముఖ్యంగా మెట్ట ప్రాంత ప్రజలకు ఆయన ఒక పెద్ద దిక్కుగా ఉండేవారని, ఆయన మృతి ఈ ప్రాంతానికి పెద్ద దెబ్బ అని ఆవేదన వ్యక్తం చేశారు.

**సమస్య వస్తే 'నేనున్నా' అనే భరోసా: ఓరుగంటి గోపాలకృష్ణ**

కాపు సామాజికవర్గ సీనియర్ నేత ఓరుగంటి గోపాలకృష్ణ ముద్రగడతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఏ చిన్న సమస్య వచ్చినా 'నేనున్నాను' అంటూ ముద్రగడ కొండంత భరోసా ఇచ్చేవారని చెప్పారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ నివాళి సంస్మరణ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు పుప్పాల బాబులు, పార్టీ రాష్ట్ర నాయకులు ములికే సత్యనారాయణ, ఎంపీటీసీ తుమ్మలపల్లి ఈశ్వరరావు, ప్రచార కమిటీ అధ్యక్షులు ఓరుగంటి ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ ఓరుగంటి సత్య నూకరాజు పాల్గొన్నారు. అలాగే బీసీ సెల్ మండల కన్వీనర్ నూజివీడు సూర్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు ఏడిది నరేష్, కాపు సంఘం సీనియర్ నాయకులు ఓరుగంటి బూరయ్య, శీలంక తాతారావు, ఓరుగంటి సీతారామరాజు, పులవకాయల రాముడు, వైఎస్ఆర్సిపి నాయకులు చల్లా భూలక్ష్మి, సాపిరెడ్డి చంటిబాబు, ములికే శ్రీను, శీరం పోతురాజు, నూజివీడు నాగేశ్వర రావు, బదిరెడ్డి కృష్ణ, ఉలవల బాల, చేదులూరి హరి, సాయి మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు, ముద్రగడ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# గోదావరి విషాద బాధిత కుటుంబాలను పరామర్శించిన జనసేన నాయకులు

### పవన్ కళ్యాణ్ ఆదేశాలతో బాధితులకు అండగా నిలిచిన పార్టీ నాయకులు



**ఎటపాక, జూలై 19 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం గొమ్ము కొత్తగూడెం గ్రామానికి చెందిన 11 మంది గిరిజనులు చేపల వేటకు వెళ్లగా గోదావరి నదిలో జరిగిన విషాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల్లో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఘటనపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, మృతుల కుటుంబాలకు తక్షణ సాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25 వేల చొప్పున అందించాలని ఆదేశించారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించాలని అధికారులను సూచించారు. దీంతో అధికారులు వెంటనే గ్రామానికి చేరుకుని అత్యవసర ఆర్థిక సహాయం అందించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆదివారం ఎటపాక, చింతూరు మండలాల జనసేన పార్టీ నాయకులు గొమ్ము కొత్తగూడెం గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. బాధితులను ఓదార్చి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జనసేన నాయకులు మారాసు గంగాధర్, కొమ్ము వెంకటేష్, బేడె సతీష్, తీగల కవిత, తీగల రవి, నాగులంచు కార్తీక్, తత్రపల్లి సత్యనారాయణ, వెంకన్నబాబు, పొందు రమణయ్య, మైప సాయి, చుక్క కార్తీక్, మంద సాయి కిరణ్, గద్దల ప్రవీణ్, మందా శివాజీ, ఇసంపల్లి సాయికుమార్, గద్దల వీరేంద్ర, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరరెడ్డి మరణం తెలుగుదేశం పార్టీకి,కుటుంబానికి,తీరని లోటు!..

### రంపచోడవరం,నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి!..






**వి.ఆర్.పురం,జులై19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఎం.పి.టి.సి,వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి,మృతి తెలుగుదేశంపార్టీకి తీరనిలోటని రాష్ట్రఎస్టీ సంక్షేమకమిటి చైర్ పర్సన్,రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి, అన్నారు. ఆదివారం. వరరామచంద్రపురం, మండలం పోచవరంలోని వారి స్వగృహంలో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, ఆధ్వర్యంలో వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి,(49) భౌతిక కాయంపై పూలమాలలు,పార్టీజెండాఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, పార్టీపట్ల అంకిత భావంతో, మంచి క్రమశిక్షణతో, పనిచేశారని తెలిపారు. ఆయన గతంలో కూడా ఎం.పి.టి.సి,గా పనిచేసి ప్రస్తుతం కూడా ఎం.పి.టి.సి,గా సేవలందిస్తున్నారనిపేర్కొన్నారు. ఆయనపార్టీకి చేసిన సేవలు మరువ లేనివన్నారు. ఆయన మరణం కుటుంబానికి,పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులైన భార్య వెంకట లక్ష్మి,కుమారుడు దుర్గా ప్రసాద్,కుమార్తె సీతామహాలక్ష్మి,లను ఓదార్చారు. వారుశోకాన్ని చూసిన ఆమె కంటతడి పెట్టుకున్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనమృతిపై పలువురు ప్రముఖులు సంతాపంతెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు,మాజీ అధ్యక్షులు మాజీ శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ ఆచంట శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, వాణిజ్య విభాగం నియోజకవర్గ ఇంచార్జ్ బీరక ప్రకాష్ రావు,ఆకోజు భాగ్యలక్ష్మి ఎం.పి.టి.సి, వడ్డాణపు భాగ్యలక్ష్మి, పార్టీ మాజీ అధ్యక్షులు జంగాల మల్లి కార్జునరావు, ఎస్.టి,సెల్ రాష్ట్ర నాయకులు సవలం రాజేంద్రప్రసాద్,సొసైటీ మాజీ ప్రెసిడెంట్ ముత్యాల చంద్రశేఖర్,సొసైటీ ప్రెసిడెంట్ గొంది చంద్రయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, మామిడి రాజు,మైనారిటీ నాయకులు పులి సాహెబ్,శ్రీను, రేవు సింహాచలం,భాను, జీ.వీ సత్యనారాయణ,కారం సీరమయ్య తదితరులు పాల్గొన్నారు.

# 80 సంవత్సరాల స్వతంత్ర భారతంలో అంటరానితనం, కుల వివక్ష పూర్తిగా నశించలేదు

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నల్లప్ప



**గుంతకల్లు జూలై 19 (ప్రజా జ్యోతి):** మన దేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినా స్వతంత్ర భారతంలో అంటరానిత నం, కుల వివక్ష పూర్తిగా నశించలేదు అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప అన్నారు. సామాజిక శంఖారావం అధ్యయన యాత్రల ను కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఓ. నల్లప్ప ఆదివారం గుంతకల్లు హంపిరెడ్డి భవన్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓ. నల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఇప్పటికీ 80 సంవత్స రాలు అవుతున్న భారతదేశంలో ఇంకా అంటరాని తనం, కుల వివక్ష పూర్తిగా నశించలేదు. దళితులను, దళిత మహిళ లను ఇప్పటికీ చిన్న చూపు చూస్తున్నారు, ఆలయ ప్రవేశాలు కొన్ని ప్రాంతాలలో లేవు. చాలా గ్రామాలలో దళితు లకు స్మశాన వాటికలు లేవు, వారికి సొంతంగా వ్యవసాయ భూములు లేవన్నారు. ఈ యాత్రల సందర్భంగా గుంతకల్లు మండలంలోని జి కొట్టాల గ్రామంలో దళితవాడను కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం బృందం ప్రత్యక్షంగా పరిశీలించి, ఆ ప్రాంత వాసులను కలిసి వారి సమస్యలను, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ గ్రామ దళితవాసులు మంచినీటి సదుపాయం, సిమెంటు రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాలు లేక చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో వర్షం వస్తే దాదాపుగా మూడు అడు గులు స్కూల్ నందు వర్షపు నీరు నిలువ ఉంటుంది. వీరి కి స్మశాన స్థలం పూర్తిగా హక్కు లేకుండా ఉంది. ప్రజ లకు ఉపాధి హామీ పనులు పెట్టడంలో అధికారులు వెనుకబడ్డారని జి కొట్టాల గ్రామ దళిత వాడ ప్రజలు బృందానికి విన్నవించుకు న్నారు. ఈ మీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని త్వరలోనే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు, జగ్గిలి రమేష్, పట్టణ నాయకులు మారుతి ప్రసాద్, సాకే నాగరాజు, కసాపురం రమేష్, సురేంద్ర, రంగమ్మ, మరియు రాము నాయక్, చంద్రశేఖర్, జ్యోతి, సుగుణ, ఉలిగప్ప, వెంకీ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్షలో సత్తా చాటిన ఎల్లార్తి చంద్రశేఖర్



**హొళగుంద,జూలై 19, ప్రజా జ్యోతి న్యూస్ –** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 21వ ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామినేషన్ ఫలితాల్లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం న్యాయ విద్యార్థి ఎల్లార్తి చంద్రశేఖర్ ఘన విజయం సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల విడుదలైన ఈ పరీక్ష ఫలితాల్లో ఆయన జాతీయ స్థాయిలో అర్హత సాధించి, విశ్వవిద్యాలయానికి మరియు కన్నవారికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. తీవ్రమైన పోటీ నడుమ సాగిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా మొత్తం 1,75,701 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో 1,15,805 మంది మాత్రమే అర్హత సాధించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే, రాష్ట్రవ్యాప్తంగా 2,595 మంది న్యాయ విద్యార్థులు ఈ పరీక్ష రాయగా,కేవలం 962 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించగలి గారు. ఇంతటి కఠినమైన పోటీ పరీక్షలో చంద్రశేఖర్ విజయం సాధించడం విశేషం. ఈ ఘన విజయం సాధించడం పట్ల చంద్రశేఖర్ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తు లో ఒక సమర్థవంతమైన అడ్వకేట్‌గా రాణించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, ఎక్కడ అన్యాయం జరిగినా బాధితుల పక్షాన నిలిచి తన వంతు బాధ్యతగా న్యాయపోరాటం చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాదిగా ప్రస్థానాన్ని ప్రారంభించనున్న చంద్రశేఖర్‌ను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాల య అధ్యాపకులు,తోటి విద్యార్థులు, బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు ఘనంగా అభినందించారు. ఆయన న్యాయవృత్తిలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

# నాగవంశం కళ్యాణ మండలం నిర్మాణానికి నిధులు సమీకరణ

## – నిర్మాణ పనులను వేగవంతం చేయడమే లక్ష్యం

## – రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ ప్రజాజ్యోతి న్యూస్:** విజయవాడలో డాక్టర్స్ కాలనీలో నిర్మాణంలో ఉన్న నాగవంశం కళ్యాణ మండపం నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో నిధుల సమీకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన ప్రముఖ వ్యాపారవేత్త బోని రాజు ( ఎం. కె పెయింట్స్ ) తో పాటు మోనిష ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధులు కళ్యాణ మండపం నిర్మాణానికి సహకారం అందించేందుకు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. నాగవంశం సమాజ సంక్షేమం కోసం చేపడుతున్న ఈ నిర్మాణ కార్యక్రమానికి అందరూ తోడ్పాటు అందించాలని కోరారు. రాజధాని లో నిర్మాణం జరుగుతున్న ఈ కళ్యాణ మండపం పూర్తి అయితే నాగవంశ సామాజిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. శుభకార్యాలు , సమావేశాలు , సాంస్కృతిక కార్యక్రమాలకే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాగవంశ సంక్షేమ సంఘానికి ఒక కేంద్ర బిందువుగా నిలుస్తుందన్నారు. నాగవంశ సామాజిక వర్గ అభివృద్దే తన దేశమని ప్రతీ నియోజకవర్గంలో నాగవంశ సామాజిక వర్గానికి ఒక కళ్యాణ మండపం ఉండాలన్నదే తన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాగవంశం అధ్యక్షులు బేవర రాము కోశాధికారి కాళ్ళ సత్యం కాళ్ళ వెంకట రమణ (భరత్), డోకర శ్రీను, కాళ్ళ ఈశ్వర్ రావు, కందుభుక్త రామారావు, తాలాడ చిన్న సూర్యనారాయణ, గాదు గణేష్, గాదు దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# నా కురువ జాతి కోసం .... నా ప్రాణాలు అర్పిస్తా .....

కురువ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు శివరాం

:-కురువలను ఎవరైనా తక్కువ చేస్తే చూస్తే సహించేదే లేదు .....,

:-ప్రతి ఒక్కరూ కనకదాసు అడుగుజాడల్లో నడవాలి...,

:-గజమాలతో శివరాంకు ఘన సన్మానం....

:-తదనంతరం స్టేట్ యువజన అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన శివరాం.....









**కౌతాళం, జులై 19 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళంలోని ఆదివారం రోజున కురువ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి పూలమాల వేశారు. తదనంతరం ఎమ్మిగనూరులో నిర్వహించిన కురువ సంఘం సమావేశంలో కురువ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు శివరాం మాట్లాడుతూ ఎవరైనా కురువలను తక్కువ చేసి చూస్తే సహించేది లేదని అన్నారు. కురువలకు ఎక్కడైనా ఏమైనా జరిగితే తక్షణమే స్పందిస్తామని శివరాం స్పష్టం చేశారు. నా కురువ జాతి కోసం,నా ప్రాణాలు అర్పిస్తానని శివరాం ఉన్నారు.కురువ జాతి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కురువ కులస్తులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే మాకు సమాచారం ఇస్తే తక్షణమే స్పందించి, అండగా ఉండి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. ముఖ్యంగా కురువలు అన్ని రంగంలో ఎదగాలని విజ్ఞప్తి చేశారు. మనమందరం శ్రీ భక్త కనకదాసు అడుగుజాడల్లో నడవాలని కురువ కులస్తులకు పిలుపునిచ్చారు. ఈ రోజు కనకదాసు ద్వారానే మన అందరికీ ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు, పేరునా శివరాం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శివరాంకు భారీ ఎత్తున పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కురువ సంఘం నాయకులు పెద్ద లింగన్న, రామ గోవిందప్ప, ఉచ్చన్న, పెద్ద రమేష్, రామస్వామి, నరసింహ, మల్లికార్జున, కోరి నాగరాజ్ మరియు కురువ సంఘం స్టేట్ నాయకులు, జిల్లా నాయకులు, కౌతాళం మండలం నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆగస్టు 10న చలో విజయవాడ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్, జూలై 19 ( ప్రజా జ్యోతి)** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 10న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మైదుకూరు సెక్షన్ పరిధిలో ఏపీ విద్యుత్ ఉద్యోగుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నాయబ్ రసూల్, జిల్లా అధ్యక్షులు బి.ఎన్. నాగసుబ్బయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖలో సుదీర్ఘ కాలంగా చాలిచాలని జీతాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సర్వీసు, విద్యార్హతలను పరిగణలోకి తీసుకొని ఖాళీగా ఉన్న పోస్టుల్లో తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణ తరహాలో నెలకు 48 వేల రూపాయలు వేతనం, కోటి రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, సర్వీసు ఆధారంగా రెగ్యులర్ చేయాలని వారు కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. విద్యుత్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, టాటా ఏఐజి పాలసీ అధ్వానంగా ఉందని, దీనిపై యాజమాన్యం చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. మైదుకూరు డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 10 నెలలుగా నిలిచిపోయిన ఓ అండ్ ఎం కార్మికుల ప్రమోషన్లను వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. కాశీనాయన, కలసపాడు సెక్షన్లకు అదనంగా లైన్స్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు, మైదుకూరు డివిజన్‌కు ఒక ఫోర్‌మెన్, ఎస్.ఎల్.ఐ పోస్టులు కేటాయించాలని కోరారు. డివిజన్ నాయకులు గుద్దేటి సుబ్బరాయుడు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే విడుదల చేయాలని, 2026లో పీఆర్సీ అమలు చేయాలని, జూనియర్ లైన్‌మెన్‌లకు ఏఎల్‌ఎంగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓ అండ్ ఎం కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేస్తున్నారని, వారికి ప్రత్యేక రిస్క్ అలవెన్స్ అమలు చేయాలని అన్నారు. ఈ సమస్యలన్నింటిపై పరిష్కారం కోసం ఆగస్టు 10న జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనోజ్, పెద్ద నాగేంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలలోని విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిన టీడీపీ ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 19 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం లోని బద్వేల్ మున్సిపాలిటీ, పలు మండలాలలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలురు బాలికల ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న బెడ్‌షీట్, కార్పెట్, టర్కీ టవల్, నైట్ డ్రెస్ కిట్లను బద్వేలు టీడీపీ ఇన్‌చార్జ్,ఉమ్మడి కడప డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధిలో ఉన్న బాలికల ఎస్సీ 1,2 వసతి గృహాలు, గుంతపల్లె లో ఉన్న బీసీ బాలుర వసతి గృహం లలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు వాషింగ్ మిషన్ అవసరం అని చెప్పగా వెంటనే స్పందించిన సూర్యనారాయణ రెడ్డి తన సొంత ఖర్చులతో వాషింగ్ మిషన్ అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పోరుమామిళ్ల మండలంలోని ప్రభుత్వ బాలుర, బాలికల గిరిజన వసతి గృహాలలో విద్యార్థులకు మెటీరియల్ కిట్లు పంపిణీ చేశారు. కాశినాయన మండలం నరసాపురం బాలుర వసతి గృహంలో కూడా విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కిట్ల పంపిణీ అనంతరం విద్యార్థులకు తాను తెచ్చిన నోట్‌బుక్స్ అందజేసి, వారితో కలిసి టిఫిన్ చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వసతి గృహ సిబ్బంది,కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్రగడ కుమార్తె క్రాంతిని పరామర్శించిన పిఠాపురం జనసేన నాయకులు

**బడుగు, బలహీన వర్గాల పాలిట దేవుడు..**

**ముద్రగడ మరణం తీరని లోటు: జనసేన శ్రేణుల నివాళి**



**(రాజమండ్రి, జూలై 19:) (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి, ప్రముఖ కాపు ఉద్యమ నేత ముద్ర గడ పద్మనాభం అకాల మరణం పట్ల పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజమండ్రిలో ఉన్న ముద్రగడ పద్మనాభం కుమార్తె బార్లపూడి క్రాంతి జనసేన నాయకులు ఆదివారం ప్రత్యేకంగా కలిసి పరామర్శించారు. ఈ కష్ట సమయంలో ఆమెకు, వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితం కాకుండా, సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, నిరుపేదల పాలిట ఆయన ఒక దేవుడిలా నిలిచారని గుర్తుచేసుకు న్నారు. అలాంటి గొప్ప నాయకుడి అకాల మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకే కాకుండా, సామాజిక ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఈ పరామర్శ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పలువురు కీలక జనసేన నాయకులు పాల్గొన్నారు:**

మేడిశెట్టి నాగమణి గొల్లప్రోలు మండలం కాకినాడ పార్లమెంట్ రి సాదక్ ప్రతినిధి),కర్రి హరిబాబు పిఠాపురం రూరల్ మండలం, పి.దొంతమూరు విలేజ్ (జనసేన ఇన్‌చార్జ్), వినుకొండ అమ్మాజి జనసేన వీరమహిళ),ఉరుకోటి దొరబాబు గొల్లప్రోలు టౌన్ 8వ వార్డు ఇన్‌చార్జ్)(గుడాల విష్ణు ఎస్సీ సెల్ కార్యదర్శి) ఉన్నారు.

## అన్న ప్రసాదశాలపను రిశీలించిన మఠాధిపతి వెంకటాద్రి స్వామి



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జులై 19** మండల కేంద్రంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో భక్తుల సహకారంతో నిర్వహిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భోజనశాలను మఠాధిపతి శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనశాలలో భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదం నాణ్యత, పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. అక్కడ భోజనం చేస్తున్న భక్తులతో మాట్లాడి, భోజనాలు రుచికరంగా ఉన్నాయా, అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నాన్ని వృధా చేయరాదు అని భక్తులకు సూచించారు. భక్తులతో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం భోజనశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన మఠాధిపతి, నిర్వహణలో పారదర్శకతతో పాటు పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సేవను అత్యున్నత బాధ్యతగా భావించి, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన అన్నప్రసాదం అందేలా నిరంతరం కృషి చేయాలని మఠం సిబ్బందికి సూచించారు.

## ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జులై 19** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీకృత వసతి సముదాయం మరియు సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం -1 లోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న బెడ్‌షీట్, కార్పెట్, టర్కీ టవల్, నైట్ డ్రెస్ కిట్లను ఎంపీపీ వీరనారాయణరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో సమీకృత సంక్షేమ వసతి అధికారి మునెయ్య, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం- 1 అధికారి లక్కినేని బాబు,వార్డెన్ నరసింహారెడ్డి విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

దాతల సహకారంతో లయన్స్ సేవలు విస్తృతం చేస్తాము

అధ్యక్షులు లయన్ యస్. రామాంజనేయరెడ్డి

సేవకు మారు పేరు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



**రామాపురం జూలై 19 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సిబ్యాల గ్రామం బలిజపల్లి వాస్తవ్యులు కీ:శే గుగ్గిళ్ళ వెంకట రమణ గారి మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులుగంగాధర్,వెంకటేష్ గార్ల ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ యస్. రామాంజనేయరెడ్డి తెలిపారు.అనంతరం దాతలు గంగాధర్, వెంకటేష్ గార్లు మాట్లాడుతూ మా తండ్రి కి:శే గుగ్గిళ్ళ వెంకట రమణ గారి మూడవ వర్ధంతి సందర్భంగా మా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్షేక్.మహమ్మద్,మాజీ అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్,దాత కుటుంబ సభ్యులు మరియు ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగట్టులో పోలీసుల అవగాహన సదస్సు

మహిళల రక్షణ నుంచి సైబర్ నేరాల వరకు పలు అంశాలపై అవగాహన



**ఎటపాక, జూలై 19 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ పరిధిలోని ఎటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ, ఎటపాక పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అప్పలరాజు ఆధ్వర్యంలో ఆదివారం గొల్లగట్టు గ్రామంలో గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, మహిళలపై వేధింపులు, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల గోదావరి నదిలో చోటుచేసుకున్న ప్రమాదాల దృష్ట్యా ప్రాణాలకు ప్రమాదకరంగా నదిలోకి వెళ్లి చేపల వేట చేపట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని అవగాహన కల్పించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, సందేశాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఏదైనా మోసానికి గురైతే వెంటనే పోలీసులను లేదా సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మినర్వా విద్యార్థినిలు షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక..







**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ (జూలై 19)** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్ అవార్డులకు ప్రత్తిపాడు మండలం మినర్వా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు ముగ్గురు ఎంపిక కావడం జరిగింది. ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షల్లో గొల్లవిల్లి దీప్తి 589 , ఆర్ వి ఎస్ మహాలక్ష్మి 587, గండికోట శివాంచిక 582 సాధించినందుకు గాను చైర్మన్ మురళీకృష్ణ , డీన్ ఆనంద్ జోష్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీహరి, నాగేశ్వరరావు, మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, అభినందించారు.

# కాదంబరీ జత్వానీ కేసులో కూటమి ప్రభుత్వ కుట్రలు బట్టబయలు

వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ధ్వజం

**(కాకినాడ, జూలై 19:) (ప్రజా జ్యోతి)** ముంబై నటి కాదంబరీ జత్వానీ కేసులో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ అసలు కుట్రలు సీఐడీ దాఖలు చేసిన ఛార్జ్ షీట్‌తో పూర్తిగా బట్టబయలయ్యాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం కాకినాడలో ఆమె ఒక ఘాటైన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేసిన కూటమి నేతలకు, ఈ సీఐడీ విచారణ ఫలితాలు చెంపపెట్టు లాంటివని ఆమె ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా జమ్మలమడక నాగమణి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం కాదంబరీ జత్వానీ లాంటి ఒక తీవ్రమైన ఆర్థిక నేరస్తురాలిని, బ్లాక్‌మెయిలర్‌ను వెనకేసుకొచ్చిందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నేత కుక్కల విద్యాసాగర్‌ను బెదిరించి, అతని నుంచి కోట్లాది రూపాయలు గుంజినట్లు సీఐడీ విచారణలోనే సాంకేతికంగా రుజువైందని ఆమె గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో నిజాయతీగా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ అంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్ని వంటి వారిని టార్గెట్ చేయడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ వ్యూహాత్మకం గా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. జత్వానీ వంటి బ్లాక్‌మెయిలర్ చెప్పిన అబద్ధపు మాటలను నమ్మి, నిబద్ధత గల అధికారులను తీవ్ర మానసిక వేదనకు గురిచేసి వారి కెరీర్‌తో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అధికారులపై వేసిన అభాండాలకు, వారి ప్రతిష్టకు జరిగిన భంగానికి ఇప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని నాగమణి నిలదీశారు.



### హోం మంత్రి వంగలపూడి అనిత రాజీనామా చేయాలి

ఈ మొత్తం కుట్ర వెనుక అసలు సూత్రధారి, పాత్రధారి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితేనని నాగమణి సంచలన ఆరోపణ చేశారు. "గతంలో ఆర్థిక నేరాల నిందితురాలైన జత్వానీని పక్కన కూర్చోబెట్టుకుని హోం మంత్రి అనిత ప్రెస్ మీట్లు నిర్వహించడం సిగ్గుచేటు. ఒక బ్లాక్‌మెయిలర్‌కు అంతటి ప్రాధాన్యత ఇచ్చి, ప్రభుత్వం తరఫున వంత పాడిన అనితకు ఏమాత్రం నైతిక విలువలు ఉన్నా, ఆమె తక్షణమే తన హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలి" అని నాగమణి డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ఒక నిందితురాలికి కూటమి ప్రభుత్వం విలాసవంతమైన ఏర్పాట్లు చేసిందని నాగమణి మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వ పెద్దలు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కాదంబరి జత్వానీకి దేవాలయాల్లో విఐపి ప్రోటోకాల్ దర్శనాలు కల్పించారని, స్టార్ హోటళ్లలో బస, విఐపి ట్రీట్మెంట్ వంటి సదుపాయాలు కల్పించడం ప్రజాస్వామ్యానికే అవమానకరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్‌పై బురద జల్లేందుకే 'పెయిడ్ జూనియర్ ఆర్టిస్ట్' రంగంలోకి

గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో జత్వానీ బ్లాక్ మెయిల్ వ్యవహా రాలు, ఆమె గత నేర చరిత్ర పూర్తిగా వెలుగులోకి రావడంతోనే చట్టప్రకారం ఆమెపై అప్పట్లో కేసులు నమోదయ్యాయని నాగమణి స్పష్టం చేశారు. కానీ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై రాజకీయంగా బురద జల్లడానికి, వైఎస్సార్‌సీపీ ప్రతిష్టను దిగజార్చడానికి కూటమి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ఈ 'పెయిడ్ జూనియర్ ఆర్టిస్ట్'ను రంగంలోకి దించిందని విమర్శించారు. ఇలాంటి ఆర్థిక నేరస్థులను, మోసగత్తెలను వెనకేసుకుని రావడానికా రాష్ట్ర ప్రజలు కూటమి కి అధికారం ఇచ్చింది? అని నాగమణి నిలదీశారు. సీఐడీ ఛార్జ్ షీట్ ద్వారా నిజాలు నిలకడ మీద తేలాయని, ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం తన తప్పులను ఒప్పుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆదివాసీ నేడు నీ ఐక్యతను కోల్పోతే....... రేపు నీ గుర్తింపు,హక్కులను, కోల్పోతావ్........

"ఆదివాసీ మహా గర్జన"సభను ఐక్యమత్యంతో విజయవంతం చేద్దాం...

1/70 చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కంగల శ్రీనివాసు, జిల్లా చైర్మన్ లోత రామారావు.

**కూనవరం ,జులై19( ప్రజా జ్యోతి )** రంపచోడవరం జిల్లా కేంద్రంలో రేపు 20వ తేదీన 1/70 చట్టాన్ని పరిరక్షించాలని షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసి 100% శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని మరియు అరకు సభ సాక్షిగా నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని,జరిగే "ఆదివాసి మహాగర్జన" సభను విజయవంతం చేద్దామని ఆదివాసి సమాజం స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలి రావాలని,1/70 చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు కంగాల.శ్రీనివాస్ జిల్లా చైర్మన్ లోత.రామారావు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి సమాజమంతా ఏకతాటిపై వచ్చి,ఏ రోజైతే సంఘటిత ఉద్యమాలకు పూనుకుంటామో ఆ రోజు మన హక్కులు చట్టాల జోలికి ఏ గిరిజనేతర విద్రోహ శక్తి మనల్ని అడ్డుకోబోదని,మన ఐక్యతే మన గెలుపుకు మొదటి మెట్టు అని అన్నారు. ఆదివాసి సమాజమంతా ఎవరికి వారే యమునా తీరే అన్న తరహాలో నా పార్టీ అది నీ పార్టీ ఇది అంటూ రంగురంగుల జండాల మోజులో పడి జాతికి జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించేలోపు అంతా జరిగిపోతుందని,ఇకనైనా ఏ పార్టీలో ఉన్న జాతి ఉద్యమాలకు ఏకతాటిపై రావాలని ఈ సందర్భంగా ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 1/70 చట్టం పరిరక్షణ కమిటీ,జిల్లా ప్రధాన కార్యదర్శి సమర్త కృష్ణ, కో చైర్మన్లు వెదుళ్ళ లచ్చిరెడ్డి, జల్లి నరేష్ ,కారం సురేష్ బాబు, స్వప్న కుమారి, కుంజం.నారాయణమ్మ,కోశాధికారి మట్ల.కృష్ణారెడ్డి, వుండెల సామయ్య, పల్లాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధనకై,తరలి వెళ్లిన కంబదూరు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు






**కంబదూరు జూలై 19:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** వైఎస్ఆర్సీపీ మాజీ ఎంపీ,పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలో రాయలసీమ సాగునీటి సాధనకై కోసం ప్రతిష్టాత్మక "ఛలో చోళసముద్రం" మన భూములకు నీరు, మన రైతులకు న్యాయం జరగాలనే సంకల్పంతో సాగుతున్న ఈ పోరాటంలో మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మూలకనూరు తిమ్మరాయుడు, రాష్ట్ర సంయుక్త దొడగట్టు నారాయణ. జిల్లా డాక్టర్ల సంఘం అధ్యక్షుడు బొమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కంబదూరు దాదు,నియోజకవర్గ ఆర్టీఐ అధ్యక్షుడు కంబదూరు కిరణ్ , కంబదూరు టౌన్ కన్వీనర్ వడ్డేవెంకటప్ప, ఎంపీపీ తనయుడు భీమేష,మండల ప్రధాన కార్యదర్శి మల్లు వెంకటేష్. నాయకుడు వంటారెడ్డిపల్లి వెంకటేష్ బేల్దారి హనుమంత రాయుడు, కావేటి రమేష్, నీళ్ల బాబు, వన్నూర్ వైసిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మరియు రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి జన్మదిన వేడుకలకు ఘన ఏర్పాట్లు

కూనవరంలో కేక్ కటింగ్

-- సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్ల పంపిణీ

**కూనవరం, జూలై 19:** ప్రజా జ్యోతి రంపచోడవరం శాసనసభ సభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిర్యాల శిరీష దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 10:30 గంటలకు కూనవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు తెలిపారు. అనంతరం కూనవరం సీహెచ్‌సీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కూనవరం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు పిలుపునిచ్చారు.



# మీకోసం ప్రతీఏజెన్సీ పల్లెల్లో!..

# ఏజెన్సీ పేదప్రజలకు ఉచిత వైద్య సేవలు!..

**ఆంధ్రవనవాసి కళ్యాణ ఉచిత వైద్య శిబిరం!..**



**వి.ఆర్.పురం,జులై19(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఆంధ్రవనవాసి కళ్యాణ ఉచిత వైద్య సేవలు ఏజెన్సీలో ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని,ఐ.వి.వి.ఎస్ ప్రసాద్ అన్నారు. ఆదివారం, పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం, మండలంలోని అన్నవరం,ఉమ్మడివరం, గ్రామంలో ఆంధ్ర వనవాసి కళ్యాణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ పట్నం వారిచే డాక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ ఐ.వి.వి. ఎస్ ప్రసాద్,పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు డాక్టర్ శ్రీనివాసరావు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ,నేడు అనగా ఆదివారంఉమ్మడివరం గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడిప్రాంగణంలో ఆంధ్రవనవాసి కళ్యాణ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.డించారు.ఈ సందర్భంగా కూనవరం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,చొప్పెల్ల శాఖ నందు కస్టమర్ ఆవుట్ రిచ్ కార్యక్రమం.




**ఆలమూరు, జూలై19 (ప్రజాజ్యోతి న్యూస్):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖ నందు కస్టమర్ ఆవుట్ రిచ్ కార్యక్రమం శనివారం(18.7.2026న) బ్యాంకు మేనేజర్ గొల్లు గణేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో బ్యాంకు వారు ఖాతాదారులకు అందించే సేవాలు, డిపాజిట్లుద్వారా వచ్చే వడ్డీ రేట్లు,లాకర్ సదుపాయాలు, డిజిటల్ బ్యాంకింగ్, ఇన్యూరెన్స్ పాలసీలు,వ్యక్తిగత లోన్లు, ఇతర అంశాలపై బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ గొల్లు గణేష్ వివరించినారు.ఈ సమావేశం నందు గ్రామ ప్రజలు, ఖాతాదారులు, బ్రాంచ్ స్టాఫ్ ఆర్ సంతోష్ కుమార్, వి రవి కుమార్, కె నాగబాబు, కె దుర్గాప్రసాద్, డి లక్ష్మి,కె చంద్రశేఖర్, దుర్గయ్య, చందు,డ్వాక్రా యానిమేటర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,నర్సిపూడి శాఖ ఆవరణలో బ్యాంకింగ్ సేవలపై అవగాహన కార్యక్రమం.



**ఆలమూరు, జూలై 19(ప్రజాజ్యోతిన్యూస్):**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,నర్సిపూడి శాఖ ఆవరణలో శనివారం(18.7.2026న) బ్యాంకింగ్ సేవలపై బ్యాంకు మేనేజర్ నీలం శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులకు ఈ బ్యాంకు అందిస్తున్న వివిధ డిపాజిట్ పథకాలు, ఋణ సదుపాయాలు, భీమా పథకాలు, లాకర్ సదుపాయాల తో పాటు డిజిటల్ బ్యాంకింగ్ వినియోగదారులకు సూచనలు మరియు సురక్షిత వినియోగం గురించి మేనేజర్ నీలం శ్రీనివాస్ రావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఎమ్. రాహుల్,క్యాషియర్ కె. కె. కిరణ్ కుమార్ మరియు డిపాజిటర్లు,రైతులు, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రొంపిచర్ల మాదిగ దళ పోరాట సమితి అధ్యక్షుడు రామాంజనేయులు విందు కార్యక్రమానికి హాజరైన యండిపియస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్



**రొంపిచర్ల జూలై 19 ప్రజా జ్యోతి** చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలం యండిపియస్ అధ్యక్షులైన రామాంజనేయులు కుటుంబం ఆహ్వాన మేరకు ఈరోజు వారి కుటుంబ కార్యక్రమానికి హాజరైనా యండిపియస్ మాదిగల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ అన్న మరియు రాష్ట్ర కమిటీ లీడర్లు జిల్లా లీడర్లు మండల లీడర్లు నియోజకవర్గం లీడర్లు హాజరవడం జరిగినది. వారి కుటుంబ కార్యక్రమంలో పాల్గొని వారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగినది. యండిపియస్ నాయకులతో కొన్ని సమస్యల పైన మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా ముందుకెళ్లాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో యండిపియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సివి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవ ,రాష్ట్ర కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి పురుషోత్తం,తిరుపతి జిల్లా ఇన్చార్జి రవి, చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు సద్దల హరిప్రసాద్, వీరబల్లి మండల అధ్యక్షుడు గురజాల నాగరాజు, కొండపల్లి మండల అధ్యక్షుడు ఆంజనేయులు, రాము,రొంపిచర్ల మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు దివాకర్ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు రోడ్డు వెంకటరమణ, పీలేరుమండలం ప్రధాన కార్యదర్శి సద్దల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వార్థపరులు పార్టీని వీడితే వైఎస్ఆర్‌సీపీకి నష్టం లేదు

**నిబద్ధతతో నిలిచిన కార్యకర్తలే పార్టీకి అసలైన బలం**

**బడుగు, బలహీన వర్గాల సాధికారతకు వైఎస్ఆర్ సీపీ పెద్దపీట**

**అవకాశవాద రాజకీయాలు చేసేవారికి ప్రజలే గుణపాఠం చెబుతారు**

**స్వార్థపరులు, జంప్ జిలానీలు కండువాలు మార్చితే పార్టీకి నష్టమేమీ లేదు**

**అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్దే రాజకీయాలకు అసలైన కొలమానం**

**వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**




**రాయచోటి జూలై 19 ప్రజా జ్యోతి** రాజకీయాల్లో కండువాలు మార్చుకోవడం స్వార్ధ పరులు, జంప్ జిలానీలు పార్టీలు మారడం గొప్ప విషయం కాదని, అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం ఎంత అభివృద్ధి చేశామన్నదే రాజకీయాలకు అసలైన కొలమానమని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వార్ధ ప్రయోజనాల కోసం పార్టీని వీడే వారితో వైఎస్ఆర్‌సీపీకి ఎలాంటి నష్టం ఉండదని, పార్టీని నమ్మి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలే రేపటి నాయకులని అన్నారు.పార్టీ ఎంతో మందికి రాజకీయ జీవితాన్ని ఇచ్చిందని, అనేక కీలక పదవులు, సముచిత గౌరవాలు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. అధికారమే పరమావధిగా భావించే కొందరు నాయకులు పార్టీని వీడినా పార్టీ బలహీన పడదని, నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దే ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. గ్రామాలలో, వార్డులలో యువతలో ప్రజాసేవ పట్ల ఆసక్తి ఉన్న వారిని, నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసే నాయకత్వాన్ని తయారు చేసి స్వార్థ రాజకీయాలు చేసే వారికి ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు.పదవులు అనుభవించి,అధి కారం లేదని, పార్టీని వీడిన వారిని ప్రజలు అసహ్యించుకుంటున్నారు వైఎస్ ఆర్‌సీపీ ద్వారా పెద్దపెద్ద పదవులు అనుభవించి, అన్ని రకాల గౌరవాలు పొందిన కొందరు నాయకులు పార్టీ అధికారంలో లేదని స్వార్థపరులు పార్టీని వీడటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అలాంటి వారి తీరును ప్రజలు అసహ్యించు కుంటున్నారని, పార్టీకి అండగా నిలిచే నిజాయితీ గల కార్యకర్తలే వైఎస్ఆర్‌సీపీకి నిజమైన బలం అని స్పష్టం చేశారు. ఎన్ని అవమానాలు చేసినా, ఆర్థికంగా కష్టాలు వున్నా దిగజారకు కూడా పార్టీని భుజనా మోస్తున్నవారే నాయకుల న్నారు. ఎన్నో సంవత్సరాల అనుభవం ఉందని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ ఆ పార్టీ కోసం.. గత ఎన్నికలలో కష్టపడిన నాయకులను విస్మరించి, గత స్థానిక సంస్థల ఎన్నికలలో నాయకులును చేసే ధైర్యం లేక,గత స్థానిక ఎన్నికలలో దౌర్జన్యాలతో పదవులు పొందారని పదే పదే విమర్శించిచే టి డి పి వారికి వారికి కండువాలు వేసి, ఇప్పుడు వారే ఆపార్టీకి దిక్కు అయినట్లుగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు, మైనారిటీలకు, ఆర్థికంగా వెనుకబడిన వారికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది వైఎస్ఆర్‌సీపీ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం బీసీల సాధికారత కోసం చరిత్రాత్మకంగా 57 బీసీ కార్పొరే షన్లను ఏర్పాటు చేసి డైరెక్టర్లు, వేలాది మందికి అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడికి బీసీల కోసం 57 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా రాలేదని విమర్శించారు. జగన్ హయాంలో వచ్చిన జిఓ తోనే ఇప్పుడు కూడా బిసి కార్పొరేషన్ల పదవులను భర్తీ చేసారన్నారు. రాయచోటి ప్రాంతంలో కూడా బడుగు, బలహీన వర్గాలకు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్ కానీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు వంటి అనేక పదవులు కల్పించామని తెలిపారు. వడ్డెర కు రాష్ట్ర స్థాయిలో రెండు డైరెక్టర్లు, పాల ఏకిరి, మత్స్యకార, కురబ సామాజిక వర్గాలకు, మైనారిటీ సామాజిక వర్గాలకు కూడా రాష్ట్రస్థాయి అవకాశాలు ఇచ్చామని చెప్పారు. మాట ఇచ్చినట్లుగానే మైనార్టీలకు ఎమ్మెల్సీతో పాటు డిప్యూటీ చైర్మన్ పదవిని కూడా వైఎస్ఆర్‌సీపీ కల్పించిందని పేర్కొన్నారు.ఓ దళిత మహిళకు శ్రీశైలం బోర్డ్ మెంబర్ గా ఇచ్చిన ఘనత గత జగన్ ప్రభుత్వందే నన్నారు.ఈ విధంగా మీరు చేయగలుగు తారా అని ఆయన ప్రశ్నించారు.ఇలా చెప్పుకుంటే నిస్వార్థంతో, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఎన్నో పదవులును బడుగు, బలహీన వర్గాలకు వైఎస్ఆర్ సిపి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇలాంటి పార్టీ ద్వారా పదవులు పొంది, అన్ని రకాల ప్రయోజనాలను చేకూర్చుకుని కన్నతల్లి లాంటి పార్టీని వీడుతున్న వారిపట్ల మాకు ఎలాంటి నష్టం,ఆందోళన లేదన్నారు.

### దాడులు చేసిన వారితోనే వెళ్లి కలుస్తున్నారు

గతంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఇళ్లపై దాడులు చేశారని,ఇళ్లలోపలికి వచ్చి మహిళలను సైతం అవమానించారని, ఆస్తులను ధ్వంసం చేశారని, వ్యక్తిగతంగా హింసించారని చెప్పిన వారే ఈరోజు అదే పార్టీలో చేరడం ప్రజలే గమనిస్తున్నారని అన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినా అలాంటి బాధితులకు వైఎస్ఆర్‌సీపీ ఆర్థికంగా మరియు న్యాయ పరంగా అన్ని విధాలా అండగా నిలిచిందని గుర్తు చేశారు. దాడులు చేయించిన,చేసిన వారితోనే, అవమాన పరచిన వారితోనే ఈరోజు వారిని ఇళ్లకు పిలిపించుకుని కండువాలు కప్పించుకుని, వారితో కలిసి నడుస్తున్న వారిని చూసి, వారు ఎంత త్వరగా పార్టీని వీడితే అంత మంచిదని కార్యకర్తలు భావిస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తుల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం ఉండదని స్పష్టం చేశారు.


### మాకు నాయకత్వ లోటు లేదు

వైఎస్ఆర్‌సీపీకి నాయకత్వ లోటు లేదని, స్వార్థపరులు వెళ్లిపోతే ప్రజలకు అంకితభావంతో పనిచేసే కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం లభిస్తుందని గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రజల మన్ననలు పొందిన నాయకులను తీర్చిదిద్దితే ప్రజలే వైఎస్ఆర్‌సీపీకి అండగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి చెప్పుకోవాలే కానీ, కండువాలు మార్చాం..మాకు బలం పెరిగిందని చెప్పుకునేవారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎంతమంది కండువాలు మార్చారు, ఎంతమందిని పార్టీలో చేర్చుకున్నామనేది రాజకీయ విజయానికి కొలమానం కాదని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు తీర్చడం, అభివృద్ధి చేయడం, సంక్షేమాన్ని అందించడం, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే రాజకీయాల అసలు లక్ష్యమని పేర్కొన్నారు . రాయచోటి ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోయిందని, జిల్లా కేంద్రం తరలివెళ్లిందని ,ఈ పరిస్థితులలో అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, వాటిని సాధించి ప్రజల మన్ననలను పొందాలని శ్రీకాంత్ రెడ్డి హితవు పలికారు దీర్ఘకాలానికి ఉపయోగపడే సబ్ స్టేషన్ల ఏర్పాటు, కాలేటి వాగు ప్రాజెక్ట్ పనుల ప్రారంభం,జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం, వేలాదిమందికి ఇళ్ల స్థలాలతో పాటు పక్కా గృహాల మంజూరు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి, జగన్ హయాంలో ప్రతి ఆరునెలలకొకసారి కొత్త పెన్షన్లు,పెన్షన్లను, ఇతర సంక్షేమ పథకాలను ఇళ్ల వద్దకే అందించిన ఘనత గత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

# ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి జన్మదిన వేడుకలకు ఘన ఏర్పాట్లు





**కూనవరంలో కేక్ కటింగ్**

**-- సీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్ల పంపిణీ**

**కూనవరం, జూలై 19: ప్రజా జ్యోతి** రంపచోడవరం శాసన సభ సభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిర్యాల శిరీష దేవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 10:30 గంటలకు కూనవరం మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు తెలిపారు.అనంతరం కూనవరం సీహెచ్‌సీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కూనవరం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు పిలుపునిచ్చారు.

# సీఎం సభను విజయవంతం చేసేందుకు హాలహర్వి టీడీపీ నాయకుల సమావేశం



**హాలహర్వి జూలై 19, ప్రజాజ్యోతి:-** ఈనెల 25న ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో వైద్య ఆరోగ్య శాఖ సంజీవని కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు.ఈ పర్యటనను విజయవంతం చేయడానికి హాలహర్వి మండల టీడీపీ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించామని సీఎం సభకు హాలహర్వి మండలం నుండి భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అసుండి శ్రీధర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ప్రహ్లాద్ రెడ్డి, సీనియర్ నాయకులు బేవినహాల్ సుధాకర్, కామినహాల్ రమేష్, మల్లన్న పూజారి, రాజన్న స్వామి, బండారు మారుతి, కృష్ణమనాయుడు, మాజీ సర్పంచ్ మల్లికార్జున, ఉలిగప్ప తదితర హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో ఆరు మంది షైనింగ్ స్టార్స్ ఎంపిక........

**చాగలమర్రి , జులై 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;**మండలంలో పదవ తరగతి యందు అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన ఆరు మంది విద్యార్థులు ఆరు మంది షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖాధికారులు శేషశయణ రెడ్డి న్యామతుల్ల తెలిపార్. ఆదివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన అర్హత ప్రమాణాల ప్రకారం మండలానికి సంబంధించి పదవ తరగతిలో ఆరు మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. నంద్యాల పట్టణంలోని చాబోలు రహదారిలో గల ఎఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే అభినందన సభలో జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియ సోమవారం ఎంపికైన ప్రతి విద్యార్థికి పథకం ప్రశంస పత్రముతో రూ.20,000 నగదును బహుమతిని అందజేసి సత్కరిస్తారన్నారు.

# చిరంజీలు సూదులు విచ్చలవిడిగా రోడ్లపై పడేస్తున్న కాట్రేనికోన ఆర్ఎంపి పిఎంపీలు

**పట్టించుకోని అధికారులు**

**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం లో ఆర్ఎంపి పిఎంపీలు రోగులకు చేసినా ఇంజక్షన్లు సూదులు వ్యర్థపాదర్థలు వాళ్లకు ఇష్టం వచ్చినట్లుగా డంపింగ్ యార్డ్ లో మరియు రోడ్ల పై పడేస్తున్నారు. అలాగే ఇంజక్షన్లు సూదులు సంబంధిత వ్యర్థపదార్థాల వాహనాలు వారానికి ఒకసారి వస్తాయి. కానీ అలా వ్యర్థ పదార్థాలు అట్టి వాహనంలో కాకుండా పంచాయితీ చెత్త ట్రాక్టర్లులలో పడేస్తున్నారు. ముఖ్యంగా పీఎంపిఆర్ఎంపి ప్రాక్టీస్ చేసేవారు వారి వద్ద ముందుగానే మందులు నిలువ చేసుకుని మందుల దుకాణాలలో తక్కువ ధరలకు తీసుకుని బ్యాగులలో నిలువ ఉంచుకొని రోగుల వద్దకు వెళ్లి ఇంజక్షన్లు చేసి మందులు అధిక ధరలకు అమ్ముకొని డబ్బులు సొమ్ములు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు పీఎంపీలు దగ్గర ఔషధాలు నిలవంచ కూడదు అమ్మకూడదు. కానీ ప్రభుత్వం నియమనిబంధనలు త్రుంగలో తొక్కి ఇష్టానుసారం గా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పిఎంపీలు రాసి ప్రిస్క్రిప్షన్ వాళ్లకి ఇష్టం వచ్చినట్లు అర్థం కాని భాషలో రాస్తున్నారు. రోగులకు అర్థమయ్యేటట్లు తెలుగులోను లేదా ఇంగ్లీషులోనే రాయాలి.



హైకోర్టు ఆదేశం ప్రకారం ప్రిస్క్రిప్షన్ అర్థమయ్యే భాషలో విడిగా రాయాలని అక్షరాలు న్యాయస్థానాలు చెప్తున్నప్పటికీ వారి యొక్క తీరు మారలేదని ప్రజలు అంటున్నారు. తక్షణమే కాట్రేనికోన మండలంలోని పిఎంపి మరియు ఆర్.ఎం.పిల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎటువంటి భూమి కబ్జా కాలేదు

సాంసెనిగడ్డ మాదిగపల్లి ప్రజలు



**సుందుపల్లి, జూలై 19 ప్రజా జ్యోతి** సుండుపల్లి గ్రామం సాంసెనిగడ్డ మాదిగపల్లికి సంబంధించిన రాళ్ల మడుగు వీర నాగయ్య అనే వ్యక్తికి సంబంధించిన భూమిని ఊరి ప్రజలు ఆక్రమించారని అనవసరంగా అందరి పైన అలిగేషన్ పెడుతూ అందరిని ఇబ్బంది పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇతను చేస్తున్నటువంటి అలిగేషన్ అవాస్తవం ఇతని భూమి ఎటువంటి కబ్జాకు గురి కాలేదు, కావాలని ఊరందరి మీద ఇతను తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ అందరి పరువు తీస్తూ ఇబ్బందులు పాలు చేస్తున్నాడు. కావున ఈ విషయం మీద రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు అక్కడికి వచ్చి విచారణ చేసి వాస్తవాన్ని గ్రహించి అతనిని ఇటువంటి ప్రచారం చేస్తున్నందుకు కఠినంగా శిక్షించాలని మనవి చేసుకుంటున్నాము. అంతేకాకుండా ఊరికి సంబంధించి గత కొన్ని సంవత్సరాల క్రితం కేటాయించినటువంటి స్మశానాన్ని కూడా అతను ఆక్రమించి దొంగతనంగా ఆన్లైన్ చేసుకొని ఊరందరినీ కూడా మోసం చేశాడు. ఈ విషయం కూడా రెవెన్యూ అధికారులు ఒకసారి విచారణ చేసి ఆ యొక్క స్మశానాన్ని ఊరందరికీ చెందేటట్టు చేయాలని ఊరందరం కూడా మనవి చేసుకుంటున్నాము.

## చెరువుకట్ట గంగమ్మ తల్లికి బోనాలు సమర్పణ......

శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చిన చెరువుకట్ట గంగమ్మ అమ్మవారు..........




**చాగలమర్రి , జులై 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ చాగలమర్రి పట్టణంలోని పాత శివాలయం శివారులోని చెరువుకట్ట గంగమ్మ ఆలయంలో మండల పర్టిలైజర్స్డ పెస్టిసైడ్స్ దుకాణాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి చీర సారే సమర్పించి బోనాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరుణుడు కరుణించి వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు,ప్రజలు సుభిక్షముగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాల యజమానులు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డోన్ లోరైల్వేఐజిఅంజనికుమార్ సింగ్, కమాండర్ రూము ఆర్,పిఎఫ్ స్టేషను సందర్శించారు,



**డోన్ ప్రజా జ్యోతి జూలై 19** నంద్యాల జిల్లాడోన్ టౌన్ నందుఆర్పిఎఫ్ స్టేషన్ ను ఆదివారం రైల్వే ఐజి అంజని కుమార్ సింగ్ తనిఖీ చేశారు. రైల్వే శాఖకు చెందిన పది లక్షల విలువైన 1300 కిలోల రాగి జంపర్ల అక్రమ తరలింపుకు సంబంధించిన కేసు దర్యాప్తు పురోగతిని రైల్వే ఐజి అంజని కుమార్ సింగ్ సమీక్షించారు. ఇప్పటికే కొంత రైల్వే ఆస్తిని స్వాధీనం చేసుకున్నామని మిగిలిన ఆస్తిని రికవరీతోపాటు కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వివరించారు. ఈ దర్యాప్తు ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం ఆధ్వర్యంలో గుంతకల్లు క్రైమ్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ వారి సహకారంతో కొనసాగుతుందని తెలిపారు. రైల్వే ఆస్తుల రక్షణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా అప్రమత్తంగా పనిచేయాలని భద్రత ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని ఐజి అంజనీ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఇన్స్పెక్టర్ నాగభూషణం, పట్టణ సీఐ ఇంతియాజ్ భాష, ఆర్ పి ఎస్ ఐ మాధవిలను సన్మానించారు.

## ఆళ్లగడ్డలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర



**చాగలమర్రి , జులై 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ పట్టణములో ఆదివారం సాయంత్రం వేదాంత అండ్ సైన్స్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యములో కనులపండగగ శ్రీ జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ రథయాత్ర మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నుంచి మొదలయ్యి పుర పట్టణ గుండా సాగింది. శ్రీ కృష్ణ నామస్మరణలతో మార్మోగిన మహిళల నృత్య ప్రదర్శనలు. చిన్నారుల నృత్యం ఆకట్టుకున్నాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనాతన గో స్వామి దాస్ వారితో పాటు మరికొంత మంది ప్రభుదాసులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పటిష్టంగా పూర్తి చేయాలి

**డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి**

**మదనపల్లి, కురబలకోటలో ప్రత్యేక ఎస్ఐఆర్ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లి, జూలై 19 ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకత, నిష్పాక్షికతతో నిర్వహించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మదనపల్లి మండలం చిప్పిలి గ్రామం మరియు కురబలకోట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి నిర్వహిస్తున్న సర్వే, ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల వివరాల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు, కొత్తగా అర్హత పొందిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, మరణించిన వారి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఆలస్యం లేకుండా ఆన్లైన్లో డిజిటలైజేషన్ చేసి, ప్రతి దరఖాస్తును





క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం ఎన్నికల ప్రక్రియకు ఎంతో కీలకమని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. బీఎల్ఓలకు అప్పగించిన విధులను వారే వ్యక్తిగతంగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార వ్యక్తులకు బాధ్యతలు అప్పగించరాదని స్పష్టం చేశారు. ఓటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమానత్వం, నిష్పాక్షికత పాటిస్తూ వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను వెంటనే పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చే ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు. ప్రజలు కూడా ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల శాఖ అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి ఆసుపత్రిలో 15 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

**రాయచోటి జూలై 19 ప్రజా జ్యోతి** రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 15 మంది కంటి రోగులకు ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు రాజంపేట రైల్వే కోడూరు, సుండుపల్లె,వీరబల్లి,ఎర్రవారిపాలెం,కేవీ పల్లి, కలకడ, కలికిరి, పీలేరు, గుర్రంకొండ, పెద్దమండెం, ఎన్.పి. కుంట, చక్రాయపేట,కడప తదితర ప్రాంతాల నుండి వచ్చిన 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 15 మంది కంటి రోగులకు ఆపరేషన్ నిర్వహించారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం కంటి ఆపరేషన్ కోసం వచ్చిన కంటి రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు అన్నమయ్య జిల్లా పరిధిలోని గుర్రంకొండ మండలం నడిమి కండ్రిగ పంచాయతీలోని



మటుకు గ్రామానికి చెందిన దాత ఎన్నారై ఎర్రగొండ గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సహకారంతో కంటి రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ వై వి ఆర్ స్వరూప్ గుప్తా,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ భాష,ఏపీఐఐసి మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,కంటి వైద్యులు భార్గవి,ఆత్మలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.


# శ్రీ సరస్వతి విద్యా మందిరం స్కూల్లో చిన్నారి మనస్వి జన్మదిన వేడుకలు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరం స్కూల్లో ఒకటో తరగతి చదువుతున్న మండ్ల మనస్వి జన్మదిన వేడుకలు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మనస్వి కేక్ కట్ చేసి తన పుట్టినరోజును ఆనందంగా జరుపుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యలో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం తోటి విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి వేడుకలను మరింత ఆనందంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు




పాల్గొని చిన్నారి మనస్వికి ఆశీస్సులు అందించారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రి బీ సీ జనార్దన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్. మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి జూలై 19 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోనే స్టేట్ గెస్ట్ హౌస్ నందు అన్నమయ్య జిల్లా పర్యటనకు విచ్చేసిన ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించి తాజా రాజకీయ పరిణామాలు మరియు నియోజకవర్గ అభివృద్ధి గురించి ఇరువురు చర్చించుకున్నారు.

# మహిళల భద్రత,రైతు సమస్యలు,డీఎస్సీ అక్రమాలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన కొల్లు త్రినాథ వర్మ

--మహిళలకు రక్షణ లేదు..
--రైతులకు సాగునీరు లేదు..
--డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి
-- వైసీపీ రాష్ట్ర ఆర్టీఐ జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లు త్రినాథ్ వర్మ



**అంబేద్కర్ కోనసీమ జిల్లా జూలై 19(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** రాష్ట్రంలో మహిళల భద్రత,రైతు సంక్షేమం,డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలపై కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్టీఐ జోన్-2 వర్కింగ్ ప్రెసిడెంట్ త్రినాథ వర్మ తీవ్ర విమర్శలు చేశారు.మహిళలపై దాడులు,అత్యాచారాలు,చిన్నారులపై నేరాలు,మిస్సింగ్ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గుంటూరు జిల్లా కృష్ణబాబు కాలనీలో సిమెంట్ రోడ్డు పనుల సందర్భంగా మహిళపై జరిగిన దాడి రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమని అన్నారు.ఇటువంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం కేవలం కేసులు నమోదు చేయడం,సస్పెన్షన్ చర్యలతో సరిపెడుతోందని విమర్శించారు రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

**కోనసీమ రైతులకు ఇంకా పూర్తిస్థాయిలో సాగునీరు అందలేదు**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 50 రోజులు గడిచినా కోనసీమ జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందలేదని త్రినాథ వర్మ పేర్కొన్నారు.కాలువల పూడికతీత,మరమ్మతులు,వంతెనల నిర్మాణం వంటి పనులను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కాలువలపై నిర్మాణాల కారణంగా నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.నీరు ఆలస్యంగా అందడంతో పంట కోతలు డిసెంబర్ చివరి వరకు వెళ్లే అవకాశం ఉందని,నవంబర్‌లో తుఫానులు,భారీ వర్షాలు వస్తే రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రైతుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.నిన్న అనగా శనివారం కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,అమలాపురం వైసిపి కోఆర్డినేటర్ తెలిపే శ్రీకాంత్ వైసీపీ శ్రేణులతో కలిసి నిరసన తెలుపగా మంత్రి నిమ్మల కోనసీమ పర్యటనకు వచ్చారన్నారు.అందుకే నేడు అనగా ఆదివారం మంత్రి నిమ్మల రామానాయుడు పర్యటనకి వచ్చినప్పుడు కోనసీమ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు.

**వైసీపీ హయాంలో రైతులకు ప్రాధాన్యం**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి,అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేసిందని త్రినాథ వర్మ అన్నారు.రైతు భరోసా కేంద్రాలు,నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు,ఇన్‌పుట్ సబ్సిడీ,రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచామని పేర్కొన్నారు.2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వైఎస్ రాజశేఖరరెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించే ఫైల్‌పైనే తొలి సంతకం చేశారని గుర్తు చేశారు.మరోవైపు చంద్రబాబు నాయుడు గతంలో "వ్యవసాయం దండగ" అని వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ, రైతుల పట్ల టీడీపీ వైఖరి అందరికీ తెలుసన్నారు.

**డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి**

ఇటీవల నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వెలువడుతున్నాయని,ప్రశ్నపత్రాలకు సంబంధించిన వీడియోలు కూడా బయటకు వచ్చాయని త్రినాథ వర్మ అన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ పాత్రపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి రాష్ట్రంలో మహిళల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని,కోనసీమ రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని, డీఎస్సీ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించాలని కొల్లు త్రినాథ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# కమలానికి ట్రబుల షూటర్ కావలెను



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ చిత్రపటంపై కమలం పార్టీ వేగంగా విస్తరిస్తోంది. గత కొన్ని ఎన్నికల సరళిని గమనిస్తే బీజేపీ ఓటు బ్యాంకు, సీట్ల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఒకప్పుడు నామమాత్రపు ఉనికికే పరిమితమైన పార్టీ, నేడు 8 పార్లమెంటు స్థానాలను గెలుచుకునే స్థాయికి చేరిందంటే రాష్ట్రంలో ఆ పార్టీ ప్రాభవం ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను చూసిన తెలంగాణ ఓటర్లు? కేంద్రంలో మోదీ నాయకత్వాన్ని, పార్టీ అందిస్తున్న హిందుత్వ నినాదాన్ని నమ్మి ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే, ఇంత సానుకూల వాతావరణం ఉన్నా, రేపటి ఎన్నికల్లో అధికారం హస్తగతం చేసుకోవాలనే బీజేపీ కల నిజమవ్వడానికి ఒక పెద్ద అడ్డంకి పదే పదే తెరపైకి వస్తోంది. అదే? సమర్థవంతమైన, రాష్ట్ర స్థాయి 'మాస్ లీడర్' లేకపోవడం.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో ఓటు బ్యాంకు పెరుగుతున్న మాట వాస్తవమే అయినా, దానిని క్షేత్రస్థాయిలో ఓట్లుగా మార్చి పోలింగ్ బూత్ వరకు నడిపించే బలమైన వ్యూహకర్త, ప్రజాకర్షక నాయకుడు కరవయ్యారు. ప్రత్యర్థి పార్టీలను గమనిస్తే? కాంగ్రెస్‌కు రేవంత్ రెడ్డి లాంటి దూకుడున్న మాస్ లీడర్ ఉన్నారు. బీఆర్ఎస్ వైపు చూస్తే కేసీఆర్ చరిష్మాతో పాటు కేటీఆర్, హరీశ్ రావు లాంటి వాగ్ధాటి, జనాలను ఆకట్టుకునే నేతలున్నారు. కానీ బీజేపీలో మైకు పడితే జనాలను తనవైపు తిప్పుకుని, అధికార పీఠం వైపు నడిపించగల అగ్రనేత ఎవరనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.ప్రస్తుతానికి రాష్ట్రంలో ఉన్న కిషన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సౌమ్యులుగా ముద్రపడ్డారు. క్లిష్టమైన రాజకీయ పోరాటాల్లో ఇలాంటి సౌమ్యత పార్టీని దూకుడుగా ముందుకు తీసుకెళ్లలేకపోతోంది. మరోవైపు బండి సంజయ్ మాటలు, లక్ష్మణ్ లాంటి నేతల ఉపన్యాసాలు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లను పూర్తి స్థాయిలో సమ్మోహన పరచలేకపోతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే స్థానిక నేతలు బలంగా ఉన్నారు. దాదాపు 30 స్థానాల్లో మినహా, మిగిలిన చోట్ల కేవలం నరేంద్ర మోదీ ముఖాన్ని చూసి లేదా పార్టీ సిద్ధాంతాన్ని చూసి ఓట్లేయాల్సిన పరిస్థితి ఉంది.పట్టణ ప్రాంతాల్లో మోదీ ఇమేజ్ పనిచేస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం స్థానిక నాయకత్వ బలం, ప్రజల్లో నిరంతరం ఉండే మాస్ లీడర్ చరిష్మా మాత్రమే ఓట్లను రాల్చగలవు. ఈ బలహీనతను పసిగట్టే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లాంటి ప్రత్యర్థి నేతలు ఢిల్లీ వేదికగా సైతం "తెలంగాణలో బీజేపీకి అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు" అని ధీమాగా సవాల్ విసరగలుగుతున్నారు. ఓటు బ్యాంకు ఉన్నా, దానికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకత్వం లేకపోతే ఎన్నికల రేసులో వెనుకబడక తప్పదనే విషయం కమలనాథులకు అర్థమవుతోంది.ఈ నేపథ్యంలోనే బీజేపీ జాతీయ అధిష్టానం ఇప్పుడు తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలు, మోదీ ఇమేజ్‌పైనే ఆధారపడకుండా? తెలంగాణ మట్టి వాసన తెలిసిన, దూకుడుగా ఉంటూ ప్రజలను ఉర్రూతలూగించగల ఒక సమర్థవంతమైన 'మాస్ లీడర్' కోసం అధిష్టానం వేట మొదలుపెట్టింది. లీడర్షిప్ లోపాన్ని సవరించుకుంటేనేవచ్చే ఎన్నికల్లో అధికారం సాధించడం సాధ్యమవుతుందని అటు పార్టీ శ్రేణులు, ఇటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నాయకత్వ లోటును బీజేపీ ఎంత త్వరగా భర్తీ చేస్తుందనే దానిపైనే ఆ పార్టీ తెలంగాణ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

# కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టండి

**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు**

**బీఆర్ఎస్ ధర్మపురి సోషల్ మీడియా వారియర్స్ సమావేశానికి హాజరు**



**జగిత్యాల :** కాంగ్రెస్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, చేస్తున్న తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నదని మండిపడ్డారు. అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా పని చేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం పార్టీ ధర్మపురి నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ముఖ్య అతిథిగా హాజరై, సోషల్ మీడియా వారియర్స్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోషల్ మీడియా వేదిక కాంగ్రెస్ అబద్ధాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి, నిజాలను నిలదీయాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్ పై ఉందన్నారు. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా పాత్ర అత్యంత కీలకమైందని, ప్రతి ఒక వారియర్ ఒక డిజిటల్ సైనికుడిలా పనిచేయాలని కోరారు. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొప్పుల ఈశ్వర్ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను పక్కన పెడుతున్నారని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తానని చెప్పి 30 నెలల గడిచినా వాటి ఊసే లేదన్నారు. ఎల్‌నినో ప్రభావంతో సాగు, తాగునీటికి ఇబ్బంది పడుతుంటే చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం జలాలను ఎత్తిపోసుకునే అవకాశమున్నా కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందోనని పంపులను ప్రారంభించడం లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జగిత్యాల పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, అయ్యోరి రాజేశ్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

# రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి





**రాయచోటి, జూలై 19 ప్రజా జ్యోతి** రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న రాష్ట్ర రోడ్డు రవాణా, మౌలిక వసతుల శాఖ మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు.వీరితో పాటు రాయచోటి డీఎస్పీ శ్రీ కృష్ణ మోహన్, రాయచోటి తహసీల్దార్ యామిని, ఆర్ అండ్ బి శాఖ డీఈ తదితర అధికారులు కూడా మంత్రికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి చేపడుతున్న చర్యలు, అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై కలెక్టర్, ఎస్పీలతో మంత్రి కొద్దిసేపు చర్చించారు.ఈనెల 20న మదనపల్లిలో నిర్వహించనున్న 'షైనింగ్ స్టార్స్--2026' మరియు 'మై స్కూల్--మై ప్రైడ్' కార్యక్రమాల్లో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొననున్నారు.

# జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జూలై 19 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు అభిమానులు,కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ పుట్టినరోజు వేడుకలకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై తుమ్మలపల్లి రమేష్ ను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన వెంట జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు,నాయకులు అనుకుల శ్రీకాంత్,తూము కుమార్,రాయి సాయి,వెలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్,బోధ శివ, రామచంద్రపురం ఎంపీటీసీ బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌కు ఆర్వో ప్లాంట్,విద్యార్థులకు సామాగ్రి అందజేసిన ఎమ్మెల్యే సత్యప్రభ



**కాకినాడ జిల్లా జూలై 19 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సందర్శించారు. ప్రభుత్వం తరపున విద్యార్థుల వసతి అవసరాల కోసం దుప్పట్లు,పడకలు,నైట్‌డ్రెస్‌లను పంపిణీ చేయడంతో పాటు హాస్టల్‌కు ఆర్వో వాటర్ ప్లాంట్‌ను అందజేశారు.అనంతరం హాస్టల్ కిచెన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్‌లో అందుతున్న భోజనం,వసతి సౌకర్యాలపై ఆరా తీశారు.విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు,ప్రత్తిపాడు సిహెచ్సి అభివృద్ధి కమిటీ చైర్మన్ వెలుగుల నాని,మండల జనసేన అధ్యక్షులు రామకుర్తి కామేష్,మండల కూటమి నాయకులు యర్రాబత్తుల గోవిందు నాయుడు,ఇళ్ల అప్పారావు,కుండల అప్పారావు, తటవర్తి సుబ్బారావు, బొల్లు కొండబాబు,చక్కపల్లి నవీన్,పోలిశెట్టి శ్రీనివాస్,రావూరి తాతాజీ, యువ నాయకులు శెట్టిబత్తుల వీరబాబు,గొడే హరీష్,జెడ్డా రాజేంద్ర పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో సత్తా చాటిన కంబదూరు బెస్త శివకుమార్


NATIONAL ELIGIBILITY CUM ENTRANCE TEST (UG) – 2026
Score Card

Candidate's Name: BESTHA SIVA KUMAR
Mother's Name: BESTHA SANTHOSHI KUMARI
Father's Name: BESTHA MARUTHI PRASAD
Gender: Male
Nationality: Indian

Percentile obtained

Percentile (Based on total marks obtained) in words: Ninety Eight point Nine Five Seven Nine Nine Five Three Only
Total marks obtained (out of 720): 575
Total marks obtained (out of 720) in words: Five Hundred Seventy Five Only

Cut-off percentile and marks as per NMC/DCI/NCISM regulations

Director (Exams), NTA

IMPORTANT INFORMATION

**కంబదూరు జూలై 19:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల కేంద్రానికి చెందిన బెస్త శివకుమార్ (తండ్రి: బెస్త మారుతి ప్రసాద్ (పోలీస్) జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష నీట్--2026లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.శివకుమార్ మొత్తం 720 మార్కులకు గాను 575 మార్కులు సాధించి, ఆల్ ఇండియా ర్యాంక్ 20,396ను కైవసం చేసుకున్నాడు. అలాగే 98.95 శాతం పర్సంటైల్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. నీట్--2026 ఫలితాలను జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఇటీవల విడుదల చేసింది. శివకుమార్ సాధించిన ఈ ఘనత పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నారు.

## బిజినెస్

### సానుకూలతలు కొనసాగొచ్చు

కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు కీలకం
పశ్చిమాసియా పరిణామాలపై కన్ను
ముడి చమురు ధరలపైనా దృష్టి
ఈ వారం ట్రేడింగ్‌పై నిపుణుల అంచనా



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారం సానుకూలంగా ట్రేడయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. దేశీయ కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు, కంపెనీల యాజమాన్యాలు వెల్లడించే భవిష్యత్ వ్యాపార అంచనాలు (అవుట్‌లుక్) సూచీల కదలికలను నిర్దేశించనున్నాయి. వీటితో పాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల సరళి, నైరుతి రుతుపవనాల పురోగతిపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించవచ్చు. గత వారం చివరిలో లభించిన బలమైన రికవరీతో నిఫ్టీ కీలకమైన 24,300 స్థాయిని తిరిగి అందుకోవడం మార్కెట్లో ట్రేడింగ్ మొమెంటాన్ని పెంచింది.

**250 కంపెనీల క్యూ1 ఆర్థిక ఫలితాలు**

ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి దిగ్గజాల జూన్ క్వార్టర్ ఆర్థిక ఫలితాలకు స్పందించాల్సి ఉంటుంది. ఇక ఈ వారంలో ఇన్ఫోసిస్, వన్97 కమ్యూనికేషన్స్ (పేటీఎం), జొమాటో, ఇండిగో, మీషో, బీపీసీఎల్‌తో సహా 250కి పైగా కంపెనీలు తమ క్యూ1 ఫలితాలను విడుదల చేయనున్నాయి. ఫలితాల సీజన్ ఊపందుకోవడంతో ఇన్వెస్టర్లు స్టాక్ ఆధారిత ట్రేడింగ్‌కు మొగ్గు చూపొచ్చు. ముఖ్యంగా ఇన్ఫోసిస్ ఫలితాల నేపథ్యంలో ఐటీ సెక్టార్‌పై అందరి దృష్టి కొనసాగనుంది. ఇప్పటికే టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అంచనాలకు మించిన ప్రదర్శన చేయడంతో ఐటీ రంగంపై సానుకూల సెంటిమెంట్ నెలకొంది. ఫలితాలతో పాటు కంపెనీల డిమాండ్ పరిస్థితులు, మార్జిన్లు, మూలధన వ్యయం (క్యాపెక్స్)పై యాజమాన్యాల వ్యాఖ్యలను విశ్లేషకులు నిశితంగా పరిశీలించనున్నారు.

**పశ్చిమాసియా పరిణామాలు**

జోర్డాన్ దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు మరణించిన నేపథ్యంలో, ఇరాన్‌పై అమెరికా తాజా దాడులకు దిగింది. నెల రోజుల క్రితం కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం విఫలం కావడంతో ఇరు దేశాల మధ్య శత్రుత్వం మరింత ముదిరింది. తాజా పరిణామాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా మొజ్తబా ఖమేనీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రానున్న వారంలో గ్లోబల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ఇది ఇన్వెస్టర్లలో రిస్క్--ఆఫ్ సెంటిమెంట్‌ను పెంచవచ్చు. అమెరికా--ఇరాన్ మధ్య దాడులు తీవ్రతరం కావడంతో గల్ఫ్ ప్రాంతంలో సరఫరా అడ్డంకులు తలెత్తవచ్చనే ఆందోళనలు మొదలయ్యాయి. స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ గుండా షిప్పింగ్ ఇబ్బందులకు తోడు, రెడ్ సీ (ఎర్ర సముద్రం) కూడా మూతపడవచ్చనే భయాలు మార్కెట్‌ను కలవరపరుస్తున్నాయి.

### టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ కీలక నిర్ణయం..

# అమెరికాలో భారీగా ఉద్యోగాల కోత




ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికాలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీలోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్‌ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా.. ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ.. 'వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం' అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.


## ఫేస్‌బుక్ డౌన్.. సేవల్లో ఆకస్మిక అంతరాయం..

ప్రపంచంలో ఎక్కువమంది ఉపయోగించే సోషల్ మీడియా వేదికల్లో ఒకటైన ఫేస్‌బుక్ సేవల్లో అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడింది. దాంతో లక్షలాది మంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఫేస్‌బుక్ అంతరాయం కారణంగా చాలామంది వినియోగదారులు తమ ఫేస్‌బుక్ ఖాతాల్లోకి లాగిన్ కాలేకపోయినట్లు వెల్లడించారు. కొందరు లాగిన్ అయినప్పటికీ పోస్టులు చేయడం, ఫొటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయడం, న్యూస్ ఫీడ్‌ను చూడడం వంటి ముఖ్యమైన ఫీచర్లు పనిచేయలేదని పేర్కొన్నారు. ఫేస్‌బుక్ మెసెంజర్ సేవల్లో కూడా కొంతమందికి అంతరాయం కలిగింది. మెసేజస్ పంపడం, స్వీకరించడం వంటి సౌకర్యాలు సరిగా పనిచేయకపోవడంతో వినియోగదారులు అసౌకర్యానికి గురయ్యారు. బహుశా సాంకేతిక సమస్యల కారణంగా ఈ అంతరాయం కలిగి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. ఈ సమస్య భారతదేశంతోపాటు కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, టర్కీ మొదలైన దేశాల్లో కూడా తలెత్తింది. ఆయా దేశాల్లో కూడా ఫేస్‌బుక్ సేవలు నిలిచిపోయాయని ఫిర్యాదులు వచ్చాయి. కాబట్టి ఇది ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన సాంకేతిక సమస్యగా భావిస్తున్నారు.



# ఇంగ్లండ్ తీన్‌మార్.. ఫ్రాన్స్‌కు తప్పని నిరాశ

ఇంగ్లీష్ టీమ్‌దే మూడో స్థానం
సకా హ్యాట్రిక్




మయామి గార్డెన్స్ (యూఎస్): రెండోసారి సాకర్ ప్రపంచకప్ నెగ్గాలన్న కలను నెరవేర్చుకోలేకపోయిన ఇంగ్లండ్ ఈ టోర్నీని విజయంతో ముగించింది. టోర్నీ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచినా సెమీస్‌లో అర్జెంటీనా చేతిలో ఓడిన ఆ జట్టు మూడో స్థానం కోసం జరిగిన 'బ్రాంజ్ ఫైనల్' పోరులో గత ఎడిషన్ రన్నరప్ ఫ్రాన్స్‌ను చిత్తుచేసింది. ఆదివారం తెల్లవారుజామున గోల్స్ వర్షంతో తడిసి ముద్దయిన మయామి స్టేడియంలో ఇంగ్లండ్.. 6-4తో ఎంబాపె సేనపై రికార్డు విజయాన్ని సాధించింది. 'త్రీ లయన్స్' స్ట్రైకర్ బుకాయొ సకా (37వ, 45+1వ, 87వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించగా డెక్లాన్ రైస్ (3వ), ఎజ్రి కొన్సా (18వ), జూడ్ బెల్లింగ్‌హామ్ (90+8వ) తలా ఒకసారి బంతిని నెట్‌లోకి పంపారు. ఇక ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె (48వ, 66వ) మరోసారి డబుల్ ధమాకాతో వరల్డ్‌కప్‌లో రికార్డు గోల్స్ నమోదుచేసినా 'లెస్ బ్లూస్'కు పరాభవం తప్పలేదు. బ్రాడ్లీ బార్కోలా (54వ), ఉస్మాన్ డెంబెలె (90+6వ) ఇంగ్లండ్ ఆధిక్యాన్ని తగ్గించారు.

**గోల్స్ వర్షం..**

ఆట ఆరంభమై ప్రేక్షకులింకా పూర్తిస్థాయిలో తమ సీట్లలోకి రాకముందే ఇంగ్లండ్ గోల్స్ ఖాతా తెరిచింది. ఫస్టాఫ్ అంతా త్రీ లయన్స్‌దే హవా. టోర్నీ ఆసాంతం ప్రత్యర్థి జట్లకు గోల్స్ ఇవ్వకుండా అడ్డుకున్న ఫ్రాన్స్ రక్షణశ్రేణిని ఈ మ్యాచ్‌లో వాళు ఆటాడుకున్నారు. రెగ్యులర్ కెప్టెన్ హ్యారీ కేన్ బెంచ్‌కే పరిమితమవగా తాత్కాలిక సారథిగా వచ్చిన రైస్.. దాదాపు హాఫ్ పిచ్‌లో బంతినందుకుని ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించుకుంటూ బాక్స్ వెలుపలి నుంచే బాల్‌ను నెట్‌లోకి తన్నేశాడు. తొలి గోల్ కొట్టిన జోష్‌లో ఉన్న యూకేకు ఈ అర్సెనల్ మిడ్‌ఫీల్డర్ సూపర్ అసిస్ట్‌తో రెండో గోల్‌లో సాయపడ్డాడు. రైస్ చేసిన కార్నర్ కిక్‌ను కొన్సా హెడర్‌తో గోల్ కొట్టి తన జట్టుకు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత సకా మ్యాజిక్ మొ దలైంది. రష్‌ఫోర్డ్ గోల్ కొట్టే య త్నంలో ఫ్రాన్స్ గోల్‌కీపర్ మైగ్నన్‌తో పాటు ఆ జ ట్టు డిఫెండర్లు అతడిని నిలువరించినా సకా మెరుపు వేగంతో బంతిని వలలోకి నెట్టేశాడు. అదే ఊపులో ఫస్టాఫ్ స్టాపేజ్ టైమ్‌లోనూ గోల్ చేయడంతో తొలి అర్ధభాగంలోనే ఇంగ్లండ్ 4-0తో బ్రేక్‌కు వెళ్లింది. 1930 తర్వాత ఒక మ్యాచ్‌లో బ్రేక్‌కు ముందు 0-4తో ఉండటం ఫ్రాన్స్‌కు ఇదే ప్రథమం.

**పుంజుకున్న ఫ్రాన్స్**

ఫస్టాఫ్‌లో తేలిపోయిన ఫ్రాన్స్.. 1958లో బ్రెజిల్ చేతిలో ఓటమి (5-2తో) తర్వాత ఈ టోర్నీలో అతిపెద్ద అపజయం తప్పదా? అని ఆ జట్టు అభిమానులు ఆందోళనపడుతున్న వేళ రెండో అర్ధభాగంలో ఎంబాపె సేన అనూహ్యంగా పుంజుకుంది. 48వ నిమిషంలో కెప్టెన్ ఎంబాపె చేసిన రికార్డు (ఈ టోర్నీలో 21వ గోల్‌తో మెస్సీని అధిగమించాడు)గోల్‌తో ఆ జట్టు ఖాతా తెరిచింది. ఆ తర్వాత ఆరు నిమిషాలకే బార్కోలా.. ఇంగ్లండ్ గోల్‌కీపర్ డీన్ హెండర్‌సెన్‌ను బోల్తా కొట్టిస్తూ గోల్ సాధించాడు. బంతిపై పట్టు దక్కించుకున్న ఫ్రాన్స్‌కు.. 66వ నిమిషంలో ఎంబాపె వరల్డ్‌కప్‌లో 10వ గోల్ (మొత్తంగా 22వది)తో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని 4-3కు తగ్గించాడు. అయితే ఫస్టాఫ్‌లో రెండు గోల్స్ చేసిన సకా.. 87వ నిమిషంలో తమకు దక్కిన పెనాల్టీని సద్వినియోగం చేసుకుని హ్యాట్రిక్ గోల్‌ను పూర్తిచేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో డెంబెలె గోల్‌తో ఆటలో ఉత్కంఠ రేగినా ఆట ముగుస్తుందనగా ఇంగ్లండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ చేసిన గోల్‌తో ఆ జట్టు విజయం పూర్తైంది.

**ఎంబాపె రికార్డుల వేట**

ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఎంబాపె టోర్నీలో తన గోల్స్ సంఖ్యను 10కు పెంచుకుని గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ (8)ని వెనక్కినెట్టాడు. ఖతార్ ఎడిషన్‌లోనూ ఈ ఘనత సాధించిన ఎంబాపె.. ఈ టోర్నీ చరిత్రలో అత్యధిక గోల్స్ (22) కొట్టిన ఆటగాడిగానూ రికార్డు పుటల్లోకి ప్రవేశించాడు.
ఒక టోర్నీలో అత్యధిక గోల్స్ చేసినవారిలో ఎంబాపె.. తన దేశానికే చెందిన జస్ట్ ఫొంటెన్ (1958లో 13), హంగేరి ఆటగాడు సాండొర్ కొక్సిస్ (1954లో 11) తర్వాతి స్థానాల్లో నిలిచాడు. 1966లో విజేతగా నిలిచిన ఇంగ్లండ్.. మూడో స్థానంతో కాంస్యం నెగ్గడం ఇదే మొదటిసారి.
ఫిఫా సెమీస్‌లో అత్యధిక గోల్స్ నమోదైన మ్యాచ్ ఇదే. గతంలో ఫ్రాన్స్ 6-3తో (1958లో) జర్మనీని ఓడించడమే ఇప్పటిదాకా రికార్డు.
వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ కొట్టినవారిలో సర్ జెఫ్ హర్స్ (1966 ఫైనల్‌లో) తర్వాత రెండో ప్లేయర్ సకా.
టోర్నీలో బెల్లింగ్‌హామ్ చేసిన గోల్స్. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఇంగ్లండ్ ఆటగాడిగా అతడు రికార్డులకెక్కాడు.

## స్పోర్ట్స్

### శాన్వికి రెండు స్వర్ణాలు




తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ యంగ్ షట్లర్ నిమ్మ శాన్వి రెడ్డి డబుల్ గోల్డ్ మెడల్స్‌తో సత్తా చాటింది. గర్ల్స్ అండర్15 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో చాంపియన్‌గా నిలిచింది. +వశీస్త్రత్ఖుజూష్త్రఅఎ =వటవతీవఅఎవ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ శాన్వి 15-12, 12-15, 15-12తో కోరుకొండ ల్యోషాపై విజయం సాధించింది. డబుల్స్‌లో శాన్వి-ల్యోషా జోడీ 15-11, 9-15, 15-10తో టాప్ సీడ్ అభా జాదవ్-దియా ఆనంద్ ద్వయంను ఓడించి టైటిల్ సొంతం చేసుకుంది. దీంతో పాటు బెంగళూరులో జరిగే నేషనల్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను కూడా శాన్వి ఎంపికైంది.

### రన్నరప్ రిత్విక్



తెలంగాణ గ్రాండ్ మాస్టర్ రాజా రిత్విక్ అంతర్జాతీయ వేదికపై మరోసారి మెరిశాడు. ఫ్రాన్స్‌లోని మెనూయిర్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక మెనూయిర్స్ ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. చివరి, తొమ్మిదో రౌండ్‌లో నల్లపావులతో ఆడిన తెలంగాణ కుర్రాడు తన కంటే ఎక్కువ రేటింగ్ ఉన్న ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ లగార్డే మాక్సిమ్‌పై సంచలన విజయం సాధించాడు. మొత్తం 9 రౌండ్లలో 5 విజయాలు, 4 డ్రాలతో 7.0 పా యింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. భారత్‌కే చెందిన జీఎం రోహిత్ కృష్ణ కూడా ఏడు పా యింట్లు నెగ్గడంతోవిజేతను తేల్చేందుకు టై బ్రేక్‌ను లెక్కించారు. రోహిత్ కృష్ణ మెరుగైన టై బ్రేక్ స్కోరు (43) ఆధారంగా స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, రిత్విక్ (41.5) రజతం అందుకున్నాడు. ఫ్రాన్స్‌కు చెందిన జీఎం ఒమేల్జా ఆర్టెమ్ 6.5 పాయింట్లతో కాంస్య పతకం ఖాతాలో వేసుకున్నాడు.




## కేజీఎఫ్ డైరెక్టర్ హార్రర్ సినిమా.. 418 రిలీజ్ టైం ఫిక్స్

మూవీ లవర్స్‌కు కమర్షియల్ ఎంటర్‌టైనర్లను అందించిన బ్యానర్లలో టాప్‌లో ఉంటుంది మైత్రీ మూవీ మేకర్స్. కానీ ఈ వెంచర్‌లో ఇప్పటివరకు హార్రర్ జోనర్‌లో మాత్రం సినిమా రాలేదు. ఈ సారి మైత్రీ మూవీ మేకర్స్ 418 సినిమాతో హార్రర్ జోనర్‌లోకి తొలిసారి ఎంటరైంది. పతంగ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇంటర్నెట్, సోషల్ మీడియా పర్సనాలిటీ ప్రీతి పగడాల ఈ మూవీలో లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు.వీశీజఱవం తెలుగు హార్రర్ ఫిల్మ్ విడుదల తేదీని ప్రకటించారు. 418 చిత్రాన్ని జులై 31న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నట్టు ప్రకటించారు. ముంగురులు తిరిగిన పొడవాటి కురులతో ఉన్న ఓ యువతికూర్చున్న బ్యాక్ లుక్‌ను షేర్ చేయగా.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. దినేశ్ దినకరన్, సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి వెంకీ జీజీ మ్యూజిక్ కంపోజర్‌గా వ్యవహరిస్తున్నాడు.




## అనుభూతినిచ్చే థ్రిల్లర్

'అనగనగా' విజయం తర్వాత ఈటీవీ విన్ సంస్థలో సుమంత్ చేసిన సినిమా 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేశ్ కర్ణ దర్శకుడు. కె.హరీశ్ నిర్మాత. ఈ నెల 31న సినిమా థియేటర్లలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ సినిమా సాంగ్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. 'ధమ్ ధమ్..' అంటూ సాగే ఈ పాటను కృష్ణచైతన్య రాయగా, సింజిత్ యర్రమల్లి స్వరపరిచారు. సుమంత్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే థ్రిల్లర్ ఇది. ఈ స్క్రిప్ట్ విన్న వెంటనే ఇందులోని వినయ్, కార్తీక్ పాత్రలు బలంగా ఉండాలని చెప్పా. ఆ పాత్రలు బావుంటే సినిమా బావుంటుంది. ఇప్పుడు విడుదలైన పాట కూడా ఆ పాత్రలపై చిత్రీకరించినదే. ఈ సినిమాలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యత ఉంటుంది' అని తెలిపారు. థ్రిల్లర్ జానర్ గురించి ఎవరు మాట్లాడుకున్నా, ఈ సినిమా పేరు మాత్రం తప్పకుండా ప్రస్థావనకు వస్తుందని దర్శకుడు రాజేశ్ కర్ణ నమ్మకంగా చెప్పారు. ఇంకా కె.హరీశ్, వేదవ్యాస్, గౌతమ్, త్రినాథ్‌లతోపాటు ఈటీవీవిన్ ప్రతినిధి సాయికృష్ణ కూడా మాట్లాడారు.

## భగవంతుడికీ భక్తుడికీ జరిగే కథ



'ఇది ఒక మంచి ఫ్యామిలీ సబ్జెక్ట్. ఒక భక్తుడికీ, భగవంతుడికీ మధ్య జరిగే కథ ఇది. దేవుడు దిగిరావాలంటే భక్తి ఎంత ముఖ్యమో ఈ సినిమా చెబుతుంది. ఈసినిమాకు అసలు హీరో వెంకటేశ్వరస్వామి. ఆ పాత్రను రాజేంద్రప్రసాద్ అద్భుతంగా పోషించారు. ఇందులోని ప్రతి పాత్రనూ, ప్రతి పంచ్‌నూ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు' అని నటుడు శ్రీకాంత్ అన్నారు. ఆయన, లయ జంటగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మిడిల్ క్లాస్'. డా.రాజేంద్రప్రసాద్ కీలకపాత్ర పోషించారు. జి.నాగేశ్వర్‌రెడ్డి దర్శకుడు. చందు నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. రోజురోజుకీ ఆదరణ పెరుగుతున్నదని దర్శకుడు జి.నాగేశ్వరరెడ్డి చెప్పారు. ఆదరిస్తున్న ప్రేక్షకులకు నిర్మాత చందు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా సంగీత దర్శకుడు సాయికార్తీక్, డీవోపీ అంజి, మురళీగౌడ్ కూడా మాట్లాడారు.



## ఇష్టమంటేనే ఇంత కష్టమా..

శ్రీవిష్ణు, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకుడు. వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మాతలు. కోన వెంకట్ సమర్పకుడు. సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈసినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఇంత ఇష్టమా.. ఇంత ఇష్టమా.. పొంగిపోతున్నా ఈ ఒక్కమాటకీ.. ఇష్టమంటేనే ఇంత కష్టమా.. లొంగిపోతున్నా నీ పిచ్చిప్రేమకీ..' అంటూ సాగే ఈ లవ్ మెలోడీని భాస్కరభట్ల రవికుమార్ రాయగా, విజయ్ బుల్గానిన్ స్వరపరిచారు. రామ్ మిర్యాల, లిప్సిక ఆలపించారు. హీరోలోని నిస్వార్థమైన ప్రేమకు మెస్మరైజ్ అయిన హీరోయిన్ భావోద్వేగానికి లోనవుతూ పాడిన పాట ఇదని సాహిత్యం వింటే అర్థమవుతున్నది. ఈపాటలో శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌ల కెమిస్ట్రీ యువతను ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. 1992 నాటి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంత నేపథ్య కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సాయిశ్రీరామ్, నిర్మాణం: స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ.

## ఆ హీరోతో అనుపమ విడిపోయిందా? మరేంటి ఇది



సినిమా ఇండస్ట్రీలో ప్రేమ, డేటింగ్, పెళ్లి, బ్రేకప్, విడాకులు లాంటి మాటలు ఎక్కువగా వినిపిస్తుంటాయి. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి కొన్నాళ్ల క్రితం ప్రేమ వార్తలు వైరల్ అయ్యాయి. తమిళ హీరో ధ్రువ్ విక్రమ్‌తో డేటింగ్ చేస్తుందనే టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు అతడికి బ్రేకప్ చెప్పేసిందా అని సందేహం కలుగుతోంది. అనుపమ పెట్టిన తాజా పోస్ట్ దీనికి కారణం. స్వతహాగా మలయాళీ అయినప్పటికీ తెలుగులోనూ మంచి క్రేజ్ తెచ్చుకున్న అనుపమ.. తమిళంలోనూ పలు మూవీస్ చేసింది. అయితే 'బైసన్' చేస్తున్న టైంలో హీరోహీరోయిన్లు అయిన ధ్రువ్ విక్రమ్, అనుపమ మధ్య నిజ జీవితంలో ప్రేమ పుట్టిందనే టాక్ బయటకు వచ్చింది. అందుకు తగ్గట్లే కొన్ని వ్యక్తిగత ఫొటోలు కూడా సోషల్ మీడియాలో కనిపించాయి. అయితే ఇది నిజమా కాదా అనే సంగతి పక్కనబెడితే లేటెస్ట్‌గా అనుపమ.. బ్రేకప్ తర్వాత తనకు స్వాతంత్ర్యం వచ్చిందనే అర్థం వచ్చేలా ఓ క్యాప్షన్ పెట్టింది. ఫొటోలు పోస్ట్ చేసినందుకు సారీ చెబుతూ.. ఇది పెట్టేముందు ఎవరి అనుమతి అడగాల్సిన అవసరం లేకపోయిందని, వీటికి బ్యాక్ గ్రౌండ్ సాంగ్ సెలక్షన్ కోసం, ఇంకెవరో క్యాప్షన్ పెడతారని ఎదురుచూడటం లాంటివేం లేవని అనుపమ క్యాప్షన్ పెట్టింది. ఇక మరో పోస్టులో.. ఈ రోజు ప్రశాంతత నన్ను చేరుకుంది. ఒకప్పుడు నాదేనని మరిచిపోయిన జీవితాన్ని మరోసారి ప్రేమించడం ప్రారంభించా. మీ అందరినీ నేను ఎంతో ప్రేమిస్తున్నా. ఇకపై నా జీవితం పూర్తిగా నాదే అని రాసుకొచ్చింది. దీంతో అనుపమ బ్రేకప్ రూమర్స్ నిజమేనా అని మాట్లాడుకుంటున్నారు. అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఈ మధ్యే 'మరీచిక', లాక్ డౌన్ లాంటి సినిమాలతో వచ్చింది గానీ ఫ్లాప్స్ ఎదుర్కొంది. ప్రస్తుతం శర్వానంద్ సరసన 'భోగి' మూవీ చేస్తోంది. ఇది ఆగస్టులో థియేటర్లలో రిలీజ్ కానుంది.


Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,